
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 234 | మంగళవారం 14-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

- ఇజ్రాయెల్ సైన్యం సన్నాహాలు
- పునరాలోచనలో ట్రంప్

న్యూఢిల్లీ,
అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన దరిమిలా ఇరాన్‌పై మళ్లీ యుద్ధానికి ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) సిద్ధమవుతున్నట్లు మూడు ప్రధాన హిబ్రూ టీవీలు సోమవారం వెల్లడించాయి. ఈ సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా ఇజ్రాయెల్ రక్షణ అధికారులు లీక్ చేసినట్లు తెలుస్తున్నది. రెండు వారాల కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన వారం లోపలే ఈ పరిణామం చోటుచేసుకుంటున్నది. పశ్చిమాసియాలో యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఉద్దేశించి పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో ఇస్లామాబాద్‌లో 21 గంటలపాటు జరిగిన శాంతి చర్చలు విఫలమైన తర్వాత 48 గంటల్లోనే మళ్లీ ఇరాన్‌తో తలపడేందుకు ఐడీఎఫ్ సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి.ఇరాన్‌తో మళ్లీ యుద్ధాన్ని పునరుద్ధరించేందుకు సన్నాహాలు చేపట్టాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్

-మిగతా 2 లో

### భూ పరిపాలనకు కొత్త దిక్సూచి

# భూభారతి

### చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి
- రోవర్లతో సర్వే ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ**

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13
ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో

-మిగతా 2 లో





### అంగన్వాడీ టీచర్లకు
## స్మార్ట్ ఫోన్లు

- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

ఖమ్మం
సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. '

-మిగతా 2 లో

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు
- ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడత ప్రక్రియ
- అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి




హైదరాబాద్, సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13
రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026–27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది.

-మిగతా 2 లో

### దళిత మహిళ రేణుక కేసు
## ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు


### న్యాయం చేస్తామన్న కమిషన్

హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13
గత నెలలో ఒక దళిత మహిళపై డెంటల్ హాస్పిటల్ డాక్టర్ చికిత్స నెపంతో అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన గురించి వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ కేసును పోలీసులు రకరకాల మలుపులు తిప్పుతూ ఉండడంతో సదరు బాధిత మహిళ రేణుక సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కలిసి తన గోడను వెళ్ళబోసుకుంది. రేణుక విలేకరులతో మాట్లాడుతూ నాపై అఘాయిత్యానికి పాల్పడ్డ శివకుమార్ రెడ్డి ని శిక్షించి తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్లో ప్రాధేయపడగా డాక్టర్ తో కుమ్మక్కైన ఎస్సై నాగరాజు ఒక ఒప్పందం కుదుర్చుకొని డబ్బులు దండుకోమని నాకు ఉచిత సలహా ఇస్తూ నాపై నా కుటుంబం పై నా క్యారెక్టర్ పై ఎంక్వయిరీలు చేపిస్తూ నన్ను మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్న ఎస్సై నాగరాజు పై చర్య తీసుకోవాలని కమిషన్కు విజ్ఞప్తి చేసినట్టు రేణుక తెలిపారు. రెండు మాసాల నుండి ఒక దురుద్దేశంతో నన్ను పళ్ళు ట్రీట్మెంట్ పేరుతో రెండు మాసాల పాటు హాస్పిటల్ చుట్టూ తిప్పుతు నా పుట్టు పూర్వత్తరాలు తెలుసుకున్న సదరు డాక్టరు నాపై లైంగిక దాడి చేయటాన్ని ఎంతో ఆవేదనతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎస్సై నాగరాజు నా మీదనే ఎంక్వయిరీ చేస్తున్నట్టు నన్ను బజారుకీడుస్తుండడం నన్ను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే నాకు శరణ్యం అని కమిషన్కు విన్నవించినట్లు ఆమె తెలిపారు. దళిత మహిళ అయిన నాపై శివకుమార్ రెడ్డి లైంగిక దాడికి పాల్పడితే వనస్థలిపురం పోలీసు వారు కేవలం కంటి తూడుపు చర్యగా ఈ జ్ టీచింగ్ చేసినట్టుగా ఎఫ్ఐఆర్లో కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తనను ఎంతో ఆవేదనకు గురిచేసిందని రేణుక కమిషన్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపింది.ఈ విషయంపై కమిషన్ స్పందించి నీకు న్యాయం జరగడానికి తక్షణమే చర్య తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు రేణుక తెలిపారు. ఈ కార్యక్రమం లో కురుమేటి అంజయ్య మాలమహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి రాజు అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు దైవదీనం రత్లావత్ శేఖర్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి పాల్గొన్నారు.



## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

- ఉప్పల్‌లో కుప్పకూలిన రాజస్థాన్ రాయల్స్.
- రాజస్థాన్‌కు ఈ సీజన్‌లో తొలి ఓటమి రుచి చూపించిన సన్‌రైజర్స్.
- ఒకే ఓవర్లో మూడు వికెట్లతో చరిత్ర సృష్టించిన ప్రఫుల్ హింగే
- నిలబడ్డ జడ్డూ, ఫెరీరా.. కానీ దక్కని ఫలితం
- 57 పరుగుల తేడాతో హైదరాబాద్ ఘనవిజయం.




న్యూఢిల్లీ
పంతొమ్మిదో సీజన్‌లో వరస ఓటములకు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్ బై చెప్పేసింది. సొంత గడ్డపై అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ ను చిత్తుగా ఓడించింది. ఇషాన్ కిషన్(91) బ్యాటుతో విధ్వంసం సృష్టిస్తే.. కుర్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4-34), షకీబ్ హుస్సేన్(4-24)లు రాజస్థాన్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ప్రఫుల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో టాపార్డర్‌ను కూల్చగా.. టెయిలెండర్లను హుస్సేన్ మడతపెట్టేశాడు. అంతే.. సన్‌రైజర్స్ జట్టు ఉప్పల్ మైదానంలో సగర్వంగా, సంబురంగా గెలుపు తోవ తొక్కింది.ఐపీఎల్‌లో బ్యాటర్లనే నమ్ముకొనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఈసారి బౌలర్లు గెలిపించారు. ఈ సీజన్‌లో ఓడిన మూడు మ్యాచుల్లో బౌలర్లే విలన్లు.. కాగా ఉప్పల్ స్టేడియంలో మాత్రం పోటీపడి వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి రుచి చూపించారు. 217 పరుగుల ఛేదనలో తొలి ఓవర్లోనే ప్రఫుల్ హింగే (4-34) మూడు వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మొదటి బంతికే వైభవ్ సూర్యవంశీ(0)ని బోల్తా కొట్టించాడీ కుర్రాడు. పెద్ద షాట్ ఆడాలనుకున్న వైభవ్ బంతిని వికెట్ల వెనకాల గాల్లోకి లేపగా..

-మిగతా 2 లో

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

- బీజేపీ నుంచి తొలి ముఖ్యమంత్రి!

పాట్నా సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13
బీహార్‌కు తమ పార్టీ నుంచి మొదటి ముఖ్యమంత్రి ఎవరవుతారనేది మంగళవారం తేలనుందని ఆ రాష్ట్ర బీజేపీ నాయకులు సోమవారం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇందుకోసం కేంద్ర పరిశీలకుడిగా వస్తారని.. ఆయనే ముఖ్యమంత్రి ఎవరో వెల్లడిస్తారని వారు చెప్పారు. మంగళవారం చివరి క్యాబినెట్

-మిగతా 2 లో



## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

- సీఎం మమతా బెనర్జీ



2

## హెర్మూజ్ దిగ్బంధం..

### ఇరాన్ రేవులకు నౌకల రాకపోకలు బంద్

- అమల్లోకి ట్రంప్ ఆదేశాలు
- భారీగా బలగాలను మోహరించిన నౌకాదళం
- మా జోలికొస్తే పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఓడరేవూ సురక్షితంగా ఉండదు
- యూఎస్‌కు ఇరాన్ వార్నింగ్





టెహ్రాన్, సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13
ఇరాన్‌తో కీలక చర్చలు ఎటువంటి పురోగతి లేకుండా విఫలమైన తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హెర్మూజ్ జలసంధి ద్వారా ఇరాన్ ఓడరేవులను కలిపే సముద్రమార్గాన్ని అమెరికా నౌకాదళం దిగ్బంధించడం ప్రారంభిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం చేసిన ప్రకటన అమలులోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్ ఓడ రేవుల్లోకి రాకపోకలు సాగించే నౌకలను లక్ష్యంగా చేసుకుని

-మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

- పార్లమెంట్ చర్చలో ఎంపీలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్
మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని

-మిగతా 2 లో



## రాష్ట్రం నిప్పుల కొలిమి..

- అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా
- వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు
- అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



2

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మొదటి తరువాయి

సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

మొదటి తరువాయి

వికెట్ కీపర్ సలీల్ అరోరా ఒడుపుగా అందుకున్నాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే ధ్రువ్ జురెల్(0)ను బౌల్డ్ చేశాడీ పేసర్.అంతేనా.. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న ప్రిటోరియస్(0)ను ఔట్ చేసి రాజస్థాన్‌ను గట్టి దెబ్బ కొట్టాడు ప్రఫుల్. ఆ తర్వాతి ఓవర్లో యశస్వీ జైస్వాల్(1)ను షకీబ్ హుస్సేన్ ఔట్ చేయడంతో 2 పరుగులకే రాజస్థాన్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక ఆ జట్టు చిత్తుగా ఓడడం ఖాయమనుకున్న వేళ రవీంద్ర జడేజా(48), డొనొవాన్ ఫెరీరా(69) క్రీజులో పాతుకుపోయారు. సన్‌రైజర్స్ బౌలర్లను విసిగిస్తూ.. సింగిల్స్, డబుల్స్ దొంగిలించారు. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన ఫెరీరా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఎట్టకేలకు ఫెరీరాను బౌల్డ్ చేసి విడదీశాడు హుస్సేన్. కాసేపటికే మలింగ ఓవర్లో జడ్డూ వెనుదిరిగాడు. మరోసారి బంతి అందుకున్న హుస్సేన్ రెండు వికెట్లు తీసినా.. ఆఖర్లో తుషార్ దేశ్‌పాండే(25) సిక్సర్లతో హోరెత్తించాడు. కానీ, మలింగ ఓవర్లో షాట్ గురి తప్పగా ఇషాన్ చేతికి చిక్కాడు. దాంతో.. రాజస్థాన్ 159కి కుప్పకూలగా 57 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపొందింది.

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

మొదటి తరువాయి

సమావేశం తర్వాత నితీశ్ తన పదవికి రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది.దీంతో బుధవారం కొత్త సీఎం ప్రమాణ స్వీకారం ఉండొచ్చని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. శివరాజ్ సమక్షంలో తమ ఎమ్మెల్యేలు శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకుంటారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి మీడియాకు తెలిపారు. బీసీ లేదా దళితుడు బీజేపీ నుంచి సీఎం అవుతారని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తున్నది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

మొదటి తరువాయి

కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

మొదటి తరువాయి

ఎయాల్ జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు వైనెట్ న్యూస్ సైట్ ఆదివారం పేర్కొన్నది. ఇరాన్ నుంచి కూడా ఆకస్మిక దాడులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు సంసిద్ధంగా ఉండాలని కూడా జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు చానెల్ న్యూస్ వెల్లడించింది. ఇలా ఉండగా హెుర్ముజ్ జలసంధి దిగ్బంధంతోపాటు ఇరాన్‌పై పరిమిత సైనిక దాడులు పునరుద్ధరించే విషయాన్ని తన సలహాదారులు పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. యుద్ధాల పట్ల అసంతృప్తిగా ఉన్న ట్రంప్ ఇరాన్‌పై పూర్తి స్థాయి యుద్ధాన్ని తిరిగి ప్రారంభించే అవకాశం చాలా తక్కువని అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ఆదివారం పేర్కొన్నది.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

మొదటి తరువాయి

అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

## ఒకే వధువును పెళ్లాడేందుకు

# ఇద్దరు వరులు రాక..

**లక్నో -సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13**

ఒకే వధువును పెళ్లి చేసుకునేందుకు ఇద్దరు వరులు పెళ్లి వేదిక వద్దకు చేరుకున్నారు. పెళ్లి ఊరేగింపుగా వచ్చిన ఇద్దరు వరులను చూసి వధువు కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీయడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. అసలు విషయం తెలుసుకుని వారు షాక్ అయ్యారు. (ఒఃశీ స్త్రతీశీశీఎం ఖతీతీఱజవ టశీతీ శీఅవ ఎతీఱఅవ) ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం అమ్రోహాలోని బాంకెట్ హాల్‌లో పెళ్లి వేడుక కోసం వధువు కుటుంబం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే ఆ వధువును పెళ్లాడేందుకు ఇద్దరు వరులు పెళ్లి ఊరేగింపుగా అక్కడకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. దీంతో పెళ్లికూతురు కుటుంబం పోలీసులకు సమాచారం ఇచ్చింది.కాగా, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఒకే వధువును పెళ్లాడేందుకు ఇద్దరు పెళ్లికుమారులు రావడంపై ఆరా తీశారు. ఆ వధువుకు తొలుత మొరాదాబాద్‌కు చెందిన వ్యక్తితో నిశ్చితార్థం జరిగింది. అయితే ఇటీవల ఇరు కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. దీంతో మొరాదాబాద్ వ్యక్తితో నిశ్చితార్థాన్ని వధువు కుటుంబం రద్దు చేసుకున్నది. ఆ వెంటనే సంభాల్‌కు చెందిన వ్యక్తితో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నది. పెళ్లి ఖర్చుల నేపథ్యంలో ముందుగా ఖరారు చేసిన తేదీనే పెళ్లి జరిపించాలని నిర్ణయించారు. మరోవైపు నిశ్చితార్థం




రద్దుకు ముందే మొరాదాబాద్ వరుడి కుటుంబం కూడా పెళ్లి పత్రికలను ముద్రించి పంపిణీ చేసింది. దీంతో పెళ్లి ఏర్పాట్లలో ముందుకు సాగాలని వారు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో మొరాదాబాద్ పెళ్లికొడుకు కూడా తన కుటుంబంతో కలిసి ఆదివారం పెళ్లి ఊరేగింపుగా అమ్రోహాలోని పెళ్లి వేదిక వద్దకు చేరుకున్నాడు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. ఇద్దరు వరుల్లో ఎవరితో పెళ్లి జరిపించాలి అన్న నిర్ణయాన్ని వధువు కుటుంబానికే వదిలివేశారు. అయితే సంభాల్ వరుడితోనే వివాహం జరుపుతామని వధువు కుటుంబం తేల్చిచెప్పింది. దీంతో చేసేదేమీ లేక మొరాదాబాద్ పెళ్లికొడుకు తన కుటుంబంతో కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మూడు వర్గాలు పరస్పర అవగాహనకు వచ్చాయని, దీంతో ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీస్ అధికారి వెల్లడించారు.

## హెుర్ముజ్ దిగ్బంధం..

మొదటి తరువాయి

సోమవారం ఉదయం 10 గంటలకు(ఈఎస్ కాలమానం ప్రకారం) భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7.30 గంటలకు) ఈ దిగ్బంధం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌సహా ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలను ఉపయోగించే అన్ని దేశాల నౌకలపైన నిష్పాక్షికంగా ఈ చర్యను అమలు చేస్తున్నట్లు సెంట్‌కామ్ తెలిపింది. అయితే అమెరికా సైన్యం జలసంధిని పూర్తిగా మూసివేయలేదు. ఇరానేతర ఓడరేవులకు రాకపోకలు సాగించే నౌకల నౌకాయాన స్వేచ్ఛ కొనసాగుతుందని పేర్కొన్నది. ప్రపంచ నౌకా రవాణా మార్గాలకు పూర్తిగా అంతరాయం కలిగించకుండా, ఇరాన్‌ను ఏకాకిని చేయడమే లక్ష్యంగా ఇది ఒక క్రమబద్ధమైన విధానాన్ని అనుసరిస్తోందని సెంట్‌కామ్ సూచించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి రాకపోకలు సాగించే అన్ని నౌకలకు ఈ దిగ్బంధం వర్తిస్తుందని సెంట్‌కామ్ తెలిపింది. తమ ఆదేశాలను ఉల్లంఘించిన నౌకలను అడ్డుకోవడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని స్పష్టంచేసింది.

### ట్రంప్ తీవ్ర హెచ్చరికలు



ఇరాన్‌కు చట్టవిరుద్ధమైన సుంకాలు చెల్లించే ఏ నౌక అయినా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ నౌకాదళానికి చెందిన 158 నౌకలు పూర్తిగా నాశనమై సముద్ర గర్భంలో కూరుకుపోయాయని, తాము దెబ్బతీయనవి వారి వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్ అని పిలుచుకునే కొద్ది సంఖ్యలోని నౌకలు మాత్రమేనని ట్రంప్ పేర్కొన్నారు. తాము వాటిని పెద్ద ముప్పుగా పరిగణించడం లేదని, అయితే ఈ నౌకలలో ఏవైనా తమ దిగ్బంధనానికి సమీపంలోకి వస్తే సముద్రంలో పడవల్లోని డ్రగ్స్ వ్యాపారులపై తాము ఉపయోగించే అదే విధ్వంసక పద్ధతిని ఉపయోగించి వాటిని తక్షణమే నిర్మూలిస్తామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా లేదా వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకునే ఇరాన్ బలగాలపై తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. మాపై గాని, శాంతియుక నౌకలపై గాని కాల్పులు జరిపే ఏ ఇరానీయుడినైనా తునాతునకలు చేస్తాం అని ట్రంప్ పేర్కొన్నారు.

### మీరు పోరాడితే.. మేమూ పోరాడుతాం..

ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ వేగంగా స్పందించింది. హెుర్ముజ్ జలసంధి సమీపంలో ఏ విదేశీ సైనిక ఉనికి అయినా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లుగానే పరిగణిస్తామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించింది. ఇరాన్ రేవులు, తీర ప్రాంతాలపై సోమవారం నుంచి దిగ్బంధం అమలు చేస్తామని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తమ రేవులకు ముప్పు వాటిల్లిన పక్షంలో పర్షియన్ గల్ఫ్ లేదా ఒమన్ సముద్రంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండబోదని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. ప్రాంతీయ సముద్ర భద్రతను అందరూ పంచుకోవాలి. పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలో భద్రత అందరి కోసం లేదా ఎవరి కోసం కాదు. ఈ ప్రాంతంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండదు అని ప్రకటించింది.

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

మొదటి తరువాయి

భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం.

## రాష్ట్రం నిప్పుల కొలిమి..

**-అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా**
**-వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు**
**-అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**
**-19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం**
**-హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**



**హైదరాబాద్,**

ఎండల తీవ్రతతో రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. పెరిగిన ఎండలతోపాటు వడగాలులు, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడ్రోజులుగా ఎండలకు భయపడి బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. దీంతో మధ్యాహ్న సమయాల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో దాదాపు 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసినట్టు తెలిపింది.

## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

**కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్, విపక్ష బీజేపీ మధ్య పోటీ నువ్వానేనా అన్నట్టుగా సాగుతున్నది. తాజాగా సీఎం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనను ఓడించడానికి కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకమయ్యాయని అన్నారు.సామాన్య ప్రజల కోసం తాను ఒంటిచేత్తో పోరాడుతున్నానని పేర్కొన్నారు. సోమవారం బీర్భుమ్ జిల్లాలో సురి ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, ఢిల్లీ నుంచి బలగాలను దింపినంత మాత్రాన, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలువలేదని ఆమె అన్నారు. తమ పార్టీ 226 స్థానాలకు మించి గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# సమగ్ర సంపూర్ణ గ్రామాభివృద్దే గురి

**- సర్పంచ్ గొర్ల ప్రభాకర్ వెల్లడి . సర్పంచ్ ఆదేశానుశారం మల్టీటాస్క్ పనులతో బిజీగా ఉన్న సిబ్బంది..**

**గ్రామంలో అభివృద్ధి పనుల గుర్తింపుకై వార్డు సభలు,గ్రూప్ చర్చలు ముమ్మరం..**

**చర్చల్లో చిన్నా,పెద్ద తేడా లేకుండా భాగస్వాములవ్వాలని సర్పంచ్ పిలుపు ..**







తల్లాడ ఏప్రిల్ 12,సామాజిక తెలంగాణ న్యూస్

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ గొర్ల ప్రభాకర్ ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,మరియు పాలక వర్గం సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతం చేశారు.గత ఐదు సంవత్సరాలుగా గ్రామం అభివృద్ధిలో కుంటుపడింది. ఆ పరిస్థితి నుంచి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఆయన కృత నిశ్చయంతో పని చేయడానికి సంకల్పించారు.అందులో భాగంగానే అన్ని రంగాలలో అనగా విద్యుత్,పారిశుద్ధ్యం, తాగునీటి.తదితర మౌలిక సదుపాయాల కోసం ఆయన ప్రత్యేకంగా ఆయా వార్డుల్లో వార్డు సభలు,గ్రూప్ చర్చలతో వినూత్నంగా ప్రజల్లోకి వెళ్తున్నారు.అందులో భాగంగానే అన్నారుగూడెం గ్రామంలో పలుచోట్ల పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు,మౌలిక వసుతుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. బీసీ కాలనీలో : ముత్యాలమ్మ గుడి సెంటర్ నందు చేతి పంపును రిపేర్ చేయించారు వాటికి కావాల్సిన సామాగ్రిని సమకూర్చి ఎప్పటినుండో మూలన పడి ఉన్న చేతి పంపను రిపేర్ చేయించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో గొర్ల యేసు ఇంటి దగ్గర ఉన్న చేతి పంపును కూడా రిపేర్ చేయించి తాగునీటిని అందజేస్తున్నారు.ఇటువంటి మౌలిక వసతుల ఏర్పాటు చేయడమే కాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఆయన ఒక నూతన విధానాన్ని తీసు కొచ్చేందుకు ఈ క్రమంలో రానున్న రోజుల్లో ప్రతి వార్డులో కూడా వార్డు సభలు,గ్రూప్ చర్చలు అభివృద్ధి కోసం జరిగేలా చర్యలు తీసుకోవాలని సెక్రటరీకి ఆయన ఆదేశించారు.సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామం సమగ్రాబివృద్ధి చెందాలంటే ఒక వినూత్నమైన విధి విధానాలతో సిబ్బంది గ్రామ ప్రజల సహకారంతో, ప్రజా ప్రతినిధుల అండదండలతో గ్రామాభివృద్ధికై ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం అందజేసి సహకరించాలని ప్రజలను, ప్రజాప్రతినిధులను, నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలన విభాగంలో అపార అనుభవం కలిగిన నాయకులు మరియు ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, గుమస్తా రమేష్,పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్స్,స్థానికులు గోవిందు నాగేశ్వరరావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, ఇనపనూరి దాసు,గొర్ల మోషే,సురేష్,ఇస్నపల్లి దిలీప్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీపీ మండల్ సిఫారసులను అమలు చేయాలి

**బీపీ మండల్ కు భారతరత్న ఇవ్వాలి..**

**యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్..**




బషీర్ బాగ్, ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణ) :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీపీ మండల్ సిఫారసులను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను యాదవ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యాదవ జేఏసీ ఆధ్వర్యంలో యాదవ రాజకీయ సదస్సును నిర్వహించారు. అనంతరం బీపీ మండల్ ( బిందేశ్వర ప్రసాద్ మండల్) 44వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీపీ మండల్ ఉద్యమం గ్రామ గ్రామాన చేపడతామన్నారు.ట్యాంక్ బండ్ మీద బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో బీపీ మండల్ ఉద్యమం ద్వారానే యాదవులు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. తెలంగాణలో కూడా మరో మండల్ ఉద్యమం చేపడతామన్నారు.ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత బీపీ మండల్ కే దక్కుతుందన్నారు.బీపీ మండల్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలన్నారు.పార్లమెంట్ లో బీపీ మండల్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.70 కోట్ల ఓబీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్ జయంతి,వర్ధంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అధికారంగా నిర్వహించాలన్నారు.బీపీ మండల్ జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ కులాలు,బహుజన కులాలను కలుపుకొని యాదవులు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధి రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మేకల శివశంకర్ యాదవ్,గంగుల మధు యాదవ్,ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యాదవ్,ఉపాధ్యక్షుడు దారమోనీ బక్కన్న యాదవ్, కార్యదర్శులు కడారి కాశీం,తోకల మహేష్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్,యూత్ అధ్యక్షుడు నారమోని నరేష్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు మంజుల వాణి యాదవ్,లీగల్ సెల్ అధ్యక్షుడు జుర్రు అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరైవ్-అలైవ్ రోడ్డు భద్రతలపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

**- సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు .దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కుసంగి గ్రామంలోని స్థానిక రైతు వేదికలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై (రోడ్ సేఫ్టీ ) ప్రత్యేక "గ్రామసభ" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చెక్కం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి ,పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ఎఫ్ పి ఓ చైర్మన్,అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం,ఆశ వర్కర్లు,డ్వాక్రా మహిళలు,ట్రాక్టర్ యూనియన్,ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధి హస్తం వెనుకడుగు చేస్తున్న రెవెన్యూ అధికారులు

**-ప్రభుత్వ భూమిని కాపాడాలని బీఆర్ఎస్ నాయకుల ధర్నా**




శంషాబాద్ సామాజిక తెలంగాణ...

శంషాబాద్ రెవెన్యూ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీ వద్ద సర్వే నెంబర్ 626లో ఉన్న ఫారెస్ట్ గైరాన్ భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. "కింగ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీ" పేరుతో సుమారు 9.5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై గతంలోనే తహసీల్దార్ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, నేడు బీఆర్ఎస్ నాయకులు ఆక్రమణకు గురైన భూమిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమంగా ఆక్రమిస్తున్న భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోత్వాలగూడ డివిజన్ అధ్యక్షులు కొనమొల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి, చిన్నగండు రాజేందర్, రాచమల్ల జయసింహ, ఖైరమోని మల్లేష్ ముదిరాజ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పరమేశ్వరి, వీరమల్ల హనుమంత్ ముదిరాజ్, గుంటి చరణ్, పరంధాములు, చంద్రశేఖర్ యాదవ్, రమేష్ రాథోడ్, ఎయిర్పోర్ట్ కాలనీ వాసులు శ్రీకాంత్ రెడ్డి, రాచమల్ల పరుశురాం, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ పై ప్రత్యేక గ్రామ సభ

**- ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ నాగేష్**

**సర్పంచ్ తలారి అవినాష్**






సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ బొడ్మట్ పల్లి విజయవంతంగా ప్రగతి ప్రణాళిక అర్రివే -అలైవ్ కార్యక్రమం ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, సర్పంచ్ తలారి అవినాష్, మరి వార్డు మెంబర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలో రోడ్డు ప్రమాదాల గురించి గ్రామంలో భారీగా ర్యాలీ తీయడం జరిగింది, ప్రతి ఒక్కరికి రోడ్డు మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి, డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ పత్రాలు కలిగి ఉండాలని, మైనర్ లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రింక్ అండ్ డ్రైవ్ గురించి క్లుప్తంగా తెలిపారు డ్రింక్ చేసి బాగా నడుపుతే జరిమానాలతో పాటు శిక్ష కూడా విధించబడుతుందని వాహనదారులు రోడ్డుపైకి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలి మీరు సంతోషంగా ఇంటికి వెళ్తే వాళ్ళు సత్యం గా ఉంటారని జెయింట్ కలెక్టర్ నాగేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్ తలారి అవినాష్, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి టీచర్స్, మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన మంత్రి దంపతులు



సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి (13 )

రేవల్లి మండలం కేశంపేట పాత తాండకు చెందిన మాజీ సర్పంచ్ గౌడ నాయక్ గారి తమ్ముడు అంగోత్,రామ్య సాలమ్మ సాలమ్మ గార్ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శ్రీనివాస్ -లావణ్య ల వివాహ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి శ్రీమతి,శ్రీ సింగిరెడ్డి వాసంతి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖ శాంతులతో, ఐశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో రోడ్డు భద్రత వారోత్సవాలపై కార్యక్రమం . బాధ్యతే భద్రతకు ప్రధాన సూత్రం

**- సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మనోభావం**






**తల్లాడ ఏప్రిల్ 12,సామాజిక తెలంగాణ న్యూస్.**
రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా తల్లాడ పోలీస్ శాఖ అన్నారుగూడెం పంచాయతీ కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంకు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై ఆయన మాట్లాడారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగిననాడే భద్రత దొరుకుతుందని.ప్రస్తుత తరుణంలో స్పీడుగా ఉన్న ఈ యుగంలో ప్రతి ఒక్కరూ పనిని త్వరగా ముగించుకోవాలన్న ఆలోచనలతో తొందరపడుతూ ప్రథమంగా మనం నిర్వహించవలసిన బాధ్యత మర్చిపోతున్నామని ఎప్పుడైతే మనం బాధ్యతను గౌరవిస్తామో భద్రతా కూడా అదే క్రమంలో దొరుకుతుందని.ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.ప్రథమంగా రోడ్డు భద్రత వారోత్సవాల ప్రతిజ్ఞ చేశారు.ఈ క్రమంలో మా యొక్క బాధ్యతను గుర్తెరిగి భద్రతతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,పోలీస్ శాఖ, వార్డ్ మెంబర్స్,ప్రజా ప్రతినిధు లు,నాయకులు,మోటార్ ఫీల్డ్ యజమానులు,వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు, పంచాయతీ సిబ్బంది, యువకులు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

## నోములబాబుచిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎంపీపీదొడ్డ శ్రీనివాసరావు

**-కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ .**



**తల్లాడ ఏప్రిల్ 13, సామాజిక తెలంగాణ న్యూస్...**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన నోముల బాబు గత కొంతకాలంగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించారు.సోమవారం ఆయన దశదిన కార్యక్రమం అన్నారుగూడెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,ఇస్నపల్లి శ్రీనివాసరావు,గొడ్ల మోషే,గొడ్ల లక్ష్మణరావు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన చింతలపేట విద్యార్థిని ఆణిముత్యం అనూష



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 13**
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో గద్వాల పట్టణం చింతలపేట కు చెందిన నరసింహులు పావని (రేణుక) దంపతుల ముద్దుల తనయురాలు హైదరాబాద్ శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని అనూష 967/1000 మార్కులు సాధించి ఏ గ్రేడ్ తో నిలిచింది.విద్యార్థిని అనూష ఈ విధంగా ఉన్నతమైన మార్కులు సాధించడం పట్ల కాలనీవాసులు బంధుమిత్రులు విద్యార్థిని అనూషకు అభినందనలు తెలియజేస్తూ...హర్షం వ్యక్తం చేశారు

# జలియన్ వాలాబాగ్ అమరవీరులకు ఘన నివాళులు

**మందమర్రి ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణ):**
జలియన్ వాలాబాగ్ హత్యాకాండలో చనిపోయిన ప్రజలకు సోమవారం మందమర్రి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పి ఉద్యోగి రాజేష్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలోజలియన్ వాలాబాగ్ సంఘటన ఒక మరపురాని విషాద ఘట్టంని.1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన ఈహత్యాకాండలో నిరాయుధ ప్రజలు తమ ప్రాణాలను అర్పించడం, దేశ స్వేచ్ఛ కోసం చేసిన అత్యున్నత త్యాగానికి నిదర్శనంఅని అన్నారు. ఈ రోజు మనం ఆ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం అని పేర్కొన్నారు. రౌలట్ చట్టం రూపంలో వచ్చిన అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు శాంతియుతంగా సమావేశమైన సందర్భంలో, వారిపై జరిగిన కాల్పులు మానవత్వాన్ని తలదన్నే ఘటనగా నిలిచిందని, ఎలాంటి హెచ్చరిక లేకుండా జరిగిన ఈ దారుణం, బ్రిటిష్ పాలన యొక్క క్రూర స్వరూపాన్ని ప్రపంచానికి



తెలియజేసిందిని, జలియన్‌వాలాబాగ్‌లో రక్తసిక్తమైన నేల, అమాయకుల ఆర్తనాదాలు, ప్రాణాలను కాపాడుకోవడానికి చేసిన ఆఖరి ప్రయత్నాలు ఇవన్నీ భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి అని తెలిపారు. అమరవీరులు తమ ప్రాణాలను అర్పించి, భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ అనే విలువైన బహుమతిని అందించారు.ఈ



సంఘటన భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక కీలక మలుపు ఇచ్చింది అని, ప్రజలలో జాతీయ చైతన్యం మరింత పెరిగి,స్వేచ్ఛ కోసం పోరాటం మరింత ఉధృతమైంది. ఈ అమరవీరుల త్యాగమే మనకు స్వాతంత్ర్య మార్గాన్ని చూపించిందన్నారు. ఈ సందర్భంగా మనం ఒక సంకల్పం చేసుకోని,వారి త్యాగాన్ని వృథా కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, న్యాయం మరియు సమానత్వం కోసం నిలబడాలని,వారి త్యాగాలను యువత, భారతదేశ ప్రజలంతా మరువద్దని ప్రతి సంవత్సరం మనం గుర్తు చేసుకుని వారికి గాన నివాళులు అర్పించాలని, వారి త్యాగం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు.

# రోడ్డు భద్రత గురించి గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ సాయ గౌడ్

**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం టేక్మాల్ మండల్ అచ్చనపల్లిలో రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురించి గ్రామసభ నిర్వహించిన,గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచు సాయ గౌడ్, తెలియజేయునది ఏమనగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ అర్రివే ఆలివే కార్యక్రమంలో లో భాగంగా తేదీ 13.04.2026 ఈ రోజున అన్ని గ్రామపంచాయతీలో రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది 9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయగలరు. రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతోపాటు వార్డు సభ్యులు, వాహన డ్రైవర్లు, అధికారులు, గ్రామస్తులతో గ్రామ సభ ఏర్పాటు చేయవలెను.రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించవలెను.రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపైన, ట్రాఫిక్ రూల్స్ పైన గ్రామ సభలో చర్చించ వలెను. గ్రామంలో ప్రతి ఒక్కరు బైక్ రైడింగ్ సమయంలో రైడర్ తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్




ధరించే విధంగా, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే విధంగా చర్చించి, తీర్మానించవలెను . స్కూలు బస్సులు ,ఆటోలు లారీలు, ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించే విధంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా డ్రైవింగ్ చేసే విధంగా చర్చించి, తీర్మానం చేయవలెను.గ్రామ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్ (బ్లాక్ స్పాట్ ) గుర్తించవలెను. రోడ్డుకు అడ్డంగా పెరిగిన



పిచ్చి మొక్కలు చెట్లను తొలగించుటకు గ్రామపంచాయతీ చర్యలు గైకొనవలెను. రోడ్డుపక్కన గల ప్రమాదకర పాతబావులను పూడ్చి ఈటకు చర్యలు గైకొనవలెను. పోలీస్, నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్, డి ఆర్ డి ఓ రెవెన్యూ అధికారులతో రోడ్ సేఫ్టీ కమిటీ సమన్వయం చేసుకొని గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు గైకొనవలెను.ఎంపీడీవో లు మరియు ఎంపీవోలు అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరిగే విధంగా పర్యవేక్షణ చేయగలరు మెదక్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆదేశం ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# టేక్మాల్ సంతలో ఇష్టానుసారంగా వసూళు

**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ గ్రామపంచాయతీలో సంత ఘనంగా నిర్వహించడం జరుగుతుంది . దీని అధునిక చూసుకొని సంతలో వేలం పాట పాడి సంతను సద్వియం చేసుకుంటున్నారు ఒక మేకను త్రీ వీలర్ తీసుకొని పోతే 50 రూపాయలు ఫైన్ ఫోర్ వీలర్ కు కూడా అంతే, ఇంటి మేక అయిన సరే పైసలు కట్టాల్సిందే కాంట్రాక్టర్ ల ప్రవర్తన, ఇది మా ఇంటి మేక అంటే అయినా కట్టాల్సిందే, మేము లక్షలు పెట్టి కాంట్రాక్టు పట్టుకున్నాం ఎవరైతే మాకేంటి ఎవరు చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ఆటోలో పక్కన పెట్టడం జరిగింది కడితేనే నీ బండి నీకు ఇస్తాం దురుసుగా ప్రవహిస్తున్నారు, ఆటో లో ఎన్ని మేకలు పడతాయి, ర్యాలీ ఆటోలో ఎన్ని మేకలు పడతాయి, డీసీఎం లో ఎన్ని మేకలు పడతాయి, అని గమనించకుండా అన్నింటికీ ఒకటే రేటు అంటూ వంగడికి అంగడికి వస్తే రా లేకుంటే పో మాకు సంబంధం లేదు అంటున్నారు ఎవరైనా 50 రూపాయలు కట్టాల్సిందే, పైసలు లేకుండా మేకలను నడుచుకుంటూ పట్టుకొని పోతే ఈ మేకల చిట్టి ఎక్కడుంది అని బలవంతంగా వసూలు చేస్తున్నారు తన సొంత మేకకు ఎక్కడి నుంచి చిట్టి తేవాలి . అమ్మని యెడల ఇంటికి తీసుకొస్తే నువ్వు



కొనుక్కోస్తున్నావని గల్ల పట్టి గుంజుకుపోతున్నారు నేను కొనుక్కోస్తలేను నా ఇంటిది అమ్మడం పోవడం వలన ఇంటికి తీసుకుపోతున్నాను అని చెప్పడం కూడా పట్టించుకోవడం లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటున్నారు, అంటే కాంటాక్ట్ సారంగా నడుస్తున్న టేక్మాల్ మార్కెట్ ఇప్పటికైనా అధికారులు స్పందించి. టేక్మాల్ సంతలో ఇష్టానుసారంగా కాంటాక్ట్ లే రాజ్యం వాళ్ళు ఎంత అంటే అంత ఇయాల్సిందే అంటున్నారు ఒక్క మేకకు 200 చొప్పున చిట్టి చేస్తున్నారు, అయినప్పటికీ ఆ మేకను ఆటోలో తీసుకెళ్తే 50 రూపాయలు కట్టాల్సిందే లేకుంటే బండి పక్కకు పెట్టాల్సిందే అంటున్న టేక్మాల్ సంత కాంట్రాక్టర్లు ఎలాగైతే మేము కొనలేం అంటున్న బాధితులు టేక్మాల్ మార్కెట్ జీవాలను తీసుకు కు




వెళ్లాలంటేనే భయం వేస్తుంది ఎక్కడ ఎవరు పట్టుకుంటారు అని, వసుల రాజ్యం ఎక్కువైపోయింది, ఆటోలో మార్కెట్కు వెళ్లాలంటే భయం వేస్తుంది ఇప్పటికే ఫ్రీ బస్ వేయడంతో ఆటోవాలా ఆపదలో ఉన్నప్పటికీ మార్కెట్ వాళ్ళ అనక తొక్కడంతో ఎలా బతకాలని ఆలోచిస్తున్నారు ఆటోని మా బ్రతుకు అని బతుకుతే కనీసం మార్కెట్ వాళ్ళు కూడా కనికరించడం లేదని ఆటోవాలా బాబు దీప అంటున్నారు ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ఎంచుకున్నాము అని మళ్లీ పోతున్నారు ఇంటికి పోతే పెళ్లా బాధ బయటకు వస్తే ప్యాసింజర్ బాధ ఎవరు చెప్పుకోలేని పరిస్థితిలో ఆటోవాలా కుమలిపై చనిపోతున్నారు ఇప్పటికైనా ఆటో వాళ్లను ఆదుకోవాలని కోరుతున్న బాధితులు

# శ్రీ భాషిత పాఠశాల వారి ఆధ్వర్యంలో 'చలివేంద్రం' ప్రారంభోత్సవం

**ఆర్మూర్,ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణ):**
ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ పట్టణంలో గల కొత్త బస్టాండ్ లో శ్రీ భాషిత పాఠశాల వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు,విజయ్ అగర్వాల్, శ్రీనివాస్ అగర్వాల్,మహాత్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సుంకె శ్రీనివాస్,సుంకె నిశాంత్,నూకల ఉమాపతి, యువజన కాంగ్రెస్ నాయకులు,రంజిత్,ధనుష్, జానకంపేట్ శ్రీనివాస్ తదితరుల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు విజయ అగర్వాల్ మాట్లాడుతూ శ్రీ భాషిత పాఠశాల వారు చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వేసవిలో త్రాగు నీటి అవసరం అత్యంత కీలకం.అందరికీ చల్లటి నీళ్లు అందించడం బాధ్యతగా భావించి,ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. మహాత్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు,సుంకె శ్రీనివాస్ ప్రసంగిస్తూ నీటి ఇబ్బందుల దృష్ట్యా ఇలాంటి చలివేంద్రాల ను ప్రారంభించడం హర్షనీయమైన విషయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు




సమాజానికి శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యం ఆదర్శప్రాయమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ మనం ఉన్నతంగా గొప్పగా నిలబడడానికి సమాజమే కారణం అని అన్నారు. సమాజానికి మనం కూడా ఎంతో కొంత సేవ చేయాలనే అభిప్రాయంతో ప్రజల ఆరోగ్యాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాల ను ప్రారంభించాము అని అన్నారు. వేసవికాలంలో ఎక్కువగా డి ఐ డ్రేసన్ సమస్యతో, ముఖ్యంగా పిల్లలు, మహిళలు,వృద్ధులు బాధపడతారని అందుకే,ప్రతి ఒక్కరికి చల్లని,పరిశుభ్రమైన త్రాగునీరు అవసరం అని సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా శ్రీ భాషిత నిర్వహించిన సేవా కార్యక్రమం అని అన్నారు. ఆర్మూర్ లో నాలుగు ముఖ్యమైన ప్రాంతాలైన పాత బస్టాండ్,కొత్త బస్టాండ్, మామిడిపల్లి ఌ రోడ్ (రాజా రమేష్ థియేటర్),పెర్కిట్ బస్టాండ్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన అతిథులకు, పాఠశాల సిబ్బందికి శ్రేయోభిలాషులకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా,వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సికింద్రాబాద్ డీసీసీ సెక్రటరీగా యువనేత కొమ్ము మోహన్ బాబు.



**ఏప్రిల్ 13 జూబ్లీహిల్స్ (సామాజిక తెలంగాణ)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎల్లారెడ్డిగూడం ప్రాంతానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు కొమ్ము మోహన్ బాబు డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) సెక్రటరీగా నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, కష్టపడి పనిచేసే తత్వం, యువతలో ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ఈ పదవి అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.కొమ్ము మోహన్ బాబు గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన నియామకంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కొమ్ము మోహన్ బాబు మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి మరియు పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక అవగాహన పై గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ మమత నవీన్




**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ అర్రివే ఒఅలివే కార్యక్రమంలో లో భాగంగా తేదీ 13.04.2026 రోజునఎల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయము దగ్గర సర్పంచ్ ఉప్పరి మమత నవీన్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ గ్రామ సభలో 9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతోపాటు వార్డు సభ్యులు, వాహన డ్రైవర్లు, అధికారులు, గ్రామస్తులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపైన, ట్రాఫిక్ రూల్స్ పైన గ్రామ సభలో చర్చించడం జరిగింది గ్రామంలో18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, బైక్ రైడింగ్ సమయంలో రైడర్ తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే విధంగా చర్చించి, తీర్మానించనైనది . స్కూలు బస్సులు ,ఆటోలు లారీలు, ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించే విధంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా డ్రైవింగ్ చేసే విధంగా చర్చించి, తీర్మానం చేయవలెను.

## మాజీ జడ్పీటీసీ తేరా గోవర్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**-గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**సామాజిక తెలంగాణ (ఏప్రిల్ 13) పీఏ పల్లి**
పిఏపల్లి మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ......గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఆయన పిలపునిచ్చారు.గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు దృష్ట్యా భావితరాలకు మేలు కలగాలని లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**సామాజిక తెలంగాణ లక్షెటిపేట :-**
భావితరాల కోసం రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టిన మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమాజ శ్రేయస్సు దృష్ట్యా భావితరాలకు మేలు కలగాలని లక్ష్యంగా పెట్టుకుని లక్షెట్టిపేట్ మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపడుతున్నామని మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.సోమవారం లక్షెట్టిపేట్ ఐబీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో కొంతమందికి నష్టం జరిగిన, సమాజ ప్రయోజనం దృష్ట్యా అందరూ సహకరించాలని కోరారు. 100 మందిలో ఐదుగురికి నష్టం జరిగిన, వారు సహనంతో మిగతా వారికి మేలు జరిగేలా సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.మంచిర్యాల నియోజకవర్గంలో సాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు...ఈ సమావేశంలో లక్షెట్టీపేట్ మున్సిపల్ చైర్మన్ దొంతు అంజలి -నర్సయ్య,వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరి -వెంకట్ స్వామి గౌడ్ , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జమ్మికుంట గాంధీ చౌరస్తాలో దుదిల్ల శ్రీపతి రావు 27వ వర్ధంతి ఘనంగా నిర్వహణ




**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 13 ఏప్రిల్**
ఈరోజు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మంథని మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుదిల్ల శ్రీపతి రావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన శ్రీపతి రావు ఈ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రజలకు దిక్సూచిగా నిలిచిన మహానుభావుడిగా ఆయనను స్మరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలువురు సదయ్య, కౌన్సిలర్లు మాచర్ల రాజు, యాట్ల సునీత, అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి సలీం, ఎండి సజ్జు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, సలీం పాషా, పాత ప్రసాద్, చిన్నింటి నాగేంద్ర, ఆడెపు కిరణ్, చంచల శ్రీనివాస్, రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 13,**
దేవరకొండ మండలం కమలాపురం గ్రామపంచాయతీ లో గ్రామ మాజీ ఉపసర్పంచి రేపని పద్మ యాదయ్య నూతనంగా నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లును సోమవారం ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇంటి యజమాని రేపనీ పద్మ యాదయ్య లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహ సౌకర్యం కల్పించడం వల్ల వారికి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రతి ఒక్కరికి సురక్షితమైన నివాసం ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం కట్టుబడి పేదలకు ఇంద్రమ్మ గృహాలు నిర్మిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ శాఖ వారి అవగాహన సదస్సు




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 13**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 9వ వార్డులో పోలీస్ శాఖ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ గారు పాల్గొన్నారు. పోలీస్ శాఖ అవగాహన సదస్సు కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ గారు ట్రాఫిక్ సిఐ విజయ మోహన్ , చైర్ పర్సన్ గార్లు మాట్లాడుతూ... వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, టూవీలర్ వెహికల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగంగా వాహనాలు నడపరాదు అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు గారు, తొమ్మిదో వార్డు ప్రజలు, నాయకులు,

# నిఘా నేత్రాలతో నేరాలకు అడ్డుకట్ట

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి నేరాల నివారణలో ప్రజలు భాగస్వామి కావాలి.



**సూర్యాపేట ప్రతినిధి: ఏప్రిల్ 13, (సామాజిక తెలంగాణ)**

సూర్యాపేట పట్టణం పోలీస్ స్టేషన్ నందు 75 సీసీ కెమెరాలు అనుసంధానంతో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా ఎస్పీ నరసింహ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్,మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట డిఎస్పి, ఆర్డీవో, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ,నేరాల నియంత్రణ,నేరాల చేదనలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత చాలా ఉన్నదని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ముందుకు రావాలని నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధిలో రోజురోజుకు పురోగతి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతకు సూర్యాపేట పోలీస్ కట్టుబడి ఉందని నిరంతర అన్నిగా ఉంచి ప్రజలకు పోలీస్ సేవలను చేరువ చేస్తున్నాను తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో 75 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిత్యం పర్యవేక్షణ చేయటానికి పట్టణ పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీటీవీ కెమెరాల నిఘాలతో నేరాలను అరికట్టవచ్చుని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే రక్షణగా నిలుస్తాయని ఒక్కో సిసి కెమెరా 100 నేత్రాలతో వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. పట్టణంలో మరింత రక్షణ కల్పించడానికి సీసీ కెమెరాలు ఆధునికరిస్తున్నామని ఎక్కువ మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈ దిశగా ప్రజలను వ్యాపారము అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు వ్యాపారులు ముందుకు రావాలని నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. కమాండ్ అండ్ కంట్రోల్స్ సెంటర్ ప్రారంభోత్సవం నందు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ నివేదిత, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్,ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యక్రమాలు రేపు



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 13 ఏప్రిల్**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రేపు (14-04-2026) పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10:00 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మరియు పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించనున్నారు. అనంతరం సాయంత్రం 5:00 గంటల నుండి 8:00 గంటల వరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావలసిందిగా నిర్వాహకులు కోరారు

## వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి (13 )**

కొత్తకోట మండలం ఏటీఆర్ కన్వెన్షన్ లో జరిగిన శ్రీమతి శ్రీ బల్మూర్ పద్మ విష్ణువర్ధన్ రావు ఆహ్వానం మేరకు వారి కుమారుడు వంశీకృష్ణ రావు వాణి ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంటజిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జగపతిరావు, గోపాలరావు, రామచంద్ర రావు, మాజీ ఎంపిటిసి రామచంద్ర, మరియు ఇతర నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి కాపి అందజేత.



**ఆర్మూర్,ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణ):**

ఆర్మూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన అల్లపు రాజన్న ఇటీవలే అనారోగ్యం తో బాధపడుతూ సర్జరీ కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ విషయాన్ని పత్తేపూర్ కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వారు సానుకూలంగా స్పందించి చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో 3,00,000/- మూడు లక్షల రూపాయల ఎల్ ఓ సి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం పివిఆర్ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి కార్యదర్శి బత్తుల ప్రవీణ్ కుమార్,గ్రామ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి,మట్ట సంజీవ్,దామోదర్ తదితులు పాల్గొన్నారు. అనంతరం ఎల్ ఓ సి కాపీ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కి జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20, 21 తేదీలలో ఎంపీడీవో ఆఫీసులో ముందు నిర్వహిస్తున్న ధర్నాలను జయప్రదం చేయండి





**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపు.**


**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 13**

ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, మోడీ తీసుకొచ్చిన విబి - జి రాంజి చట్టం రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20, 21 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపిడిఓ ఆఫీసుల ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, రద్దుచేసి నూతనంగా జిరాంజి చట్టాన్ని తెచ్చి కార్మికుల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు. చట్టంలో ఉన్న హక్కులు తీసి భూసాముల మీద, పెట్టుబడిదారుల మీద ఆధారపడి విధంగా ఈ నూతన చట్టం ఉన్నదని తెలిపారు. ఈ కేవైసీ పేరుతో కూలీలను పనికి బందు చేస్తున్నారని విమర్శించారు. పనికి పోతే డబ్బులు రావని, సరైన వేతనం రాదని, పని ప్రదేశంలో నీడ లేదని, టెంటు లేదని, తాగడానికి నీళ్లు లేవువని, మెడికల్ కిట్టు లేదని, భీమ సౌకర్యం లేదని కార్మికులు భయపడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉపాధి పనులకు వెళ్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఒక రకంగా పేదలను ఉపాధికి దూరం చేయడానికి ఈ జిరాంజి చట్టము తెచ్చారని అన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యవసాయ కూలీలు నూతన చట్టాన్ని రద్దు చేయమంటే ఎందుకు చేయడం లేదని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి నిలబెట్టుకోవాలంటే నూతన చట్టం రద్దు కావాలంటే కార్మికులు అందరూ ఐక్యంగా, సంఘటితంగా ఈ నెల 20, 21 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ ఉపాధి హామీ కార్మికులను కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగా కమిటీ సభ్యులు మానే సాలయ్య, యాట బాలరాజు , నేరడి మహేష్, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, నీల శ్రీను, కొంతం శ్రీనివాస్ రెడ్డి, సత్తమ్మ తోపాటు పెద్దకొండూరు గ్రామంలో జక్కిడి రమణారెడ్డి, బాల్ రెడ్డి, రవింద్ రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, సంజీవ రమేష్, దోతి కేతమ్మ, జక్కడి కలమ్మ, పాక అండాలు, గూడూరు కలమ్మ, ఊదరి కేతమ్మ, గుండెబోయిన పద్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన బసిరెడ్డిపల్లి కి చెందిన జశ్విన్ చంద్ర భార్గవ

**.ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణా)**

ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇసురాజు పరమేష్- దివ్య దంపతుల కుమారుడు హైదరాబాద్ లోని ప్రైవేట్ కాలేజీ లో చదువుతున్న ఇసురాజు జశ్విన్ చంద్ర భార్గవ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 గాను 468 సాధించి (2658121407) రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించచాడు . ఈ సందర్భంగా జశ్విన్ తల్లిదండ్రులు అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి విజయం తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు మొదటి నుంచి పటిష్టమైన ప్రణాళికల తోటి చదవడం వల్లనే ఇన్ని మార్కులు సాధించినట్లు తెలియజేశాడు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ లో ఉత్తీర్ణులయి దేశ సేవ చేయడమే తన లక్ష్యమని తెలియజేశాడు. జశ్విన్ చంద్ర భార్గవను



Intermediate Public Examination, MARCH-2026, First Year (General)

Memorandum of Marks

REGD NUMBER : 2658121407
NAME : ESURAJU JASWIN CHANDRA BHARGAVA
FATHER'S NAME : ESURAJU PARAMESH
MOTHER'S NAME : ESURAJU DIVYA
DIST/COLLEGE CODE : 58/ 58377 CAT : 1 COM : 19
GENDER : MALE MEDIUM : ENGLISH PH CODE: -
(BID: G265815333)

| | | PART-I | | PART-II | PART-III | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| YEAR | SUBJECT | ENGLISH | | SANSKRIT | MATHEMATICS A | MATHEMATICS B | PHYSICS | CHEMISTRY |
| | | THEORY | PRACTICAL | | | | | |
| 1st YEAR | Max Marks | 80 | 20 | 100 | 75 | 75 | 60 | 60 |
| | Marks Secured | 79 P | 20 P | 99 P | 75 P | 75 P | 60 P | 60 P |

GRAND TOTAL: 468 GRAND TOTAL : (in words) *FOUR**SIX***EIGHT*

గ్రామానికి గ్రామ సర్పంచి తుడుము శ్రావణి రాకేష్, ఉపసర్పంచి రావుల విజయ రమేష్,ఖమ్మంపాటి శ్రీనయ్య, ఇసురాజు వెంకటేశ్వర్లు, ఇసురాజు రవి,చల్ల



ముత్తయ్య,రెబెల్లి రాజు , ఇసురాజు సైదులు,వార్డు మెంబర్ ఇసురాజు అనిల్ యాదవ్,మరియు విద్యావంతులు మేధావులు ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు అభినందించారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డ ఇంద్రేశం గడ్డ

**-ఇంద్రేశంలో విస్తరిస్తున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు**
**-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**
**-నియమాలను తుంగలో తొక్కుతున్న బిల్డర్లు**
**-ముడుపుల ఆరోపణల మధ్య నిశ్శబ్దంగా ఉన్న అధికారులు**
**-కలెక్టర్ జోక్యం కోరుతున్న స్థానికులు**










సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం మున్సిపల్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు కేంద్రబిందువుగా మారుతోంది. అనుమతులు లేకుండానే పదుల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంద్రేశం, బచ్చుగూడెం, రామేశ్వరం బండ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నిర్మాణాల విషయంలో నియమనిబంధనలు పూర్తిగా పక్కన పడుతున్నాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది బిల్డర్లు మేము లోకల్ ఎవరూ ఏమీ చేయలేరు అంటూ బహిరంగంగానే అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో మున్సిపల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ముడుపులు తీసుకుని సైలెంట్‌గా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులపై కూడా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పత్రికలు, టీవీ చానళ్లలో పలు కథనాలు వెలువడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఒక పత్రిక విలేకరి ఫిర్యాదు చేసినప్పటికీ, దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు వెల్లడించలేదు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ, కొందరు నిర్మాణాలను ఆపడం లేదని సమాచారం. ఈ విషయంలో రాజకీయ ఒత్తిడులు ఉన్నట్లు అధికారులు పరోక్షంగా వెల్లడిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వారు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా పి.ఎన్.ఆర్ నవ్య , కాలనీలో దాదాపు అన్ని భవనాలూ అక్రమ నిర్మాణాలేనని ఆరోపిస్తున్నారు. ప్రజలనుమోసం చేసి అనుమతులు లేని భవనాలను అమ్ముకుంటూ కొందరు బిల్డర్లు లాభాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం

**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 13
చౌటుప్పల్ పట్టణంలో 12వ వార్డు లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అను రాధ మాట్లాడుతూ అన్ని మండలాలలో గ్రామాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వలేదు అవి ఎప్పుడు ఇస్తారు అని అన్నారు. మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రభుత్వం మహిళా సంఘం అని మహిళలు ఐద్వా లో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, పట్టణ నాయకురాలు చింతల రజిత, సుజాత, ప్రశాంతి, లావణ్య, అమరావతి, ఉష, శ్రావణి ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో పంచాయతీ భవన నిర్మాణం వద్దు జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి





పీఏ పల్లి (సామాజిక తెలంగాణ) ఏప్రిల్ 13
నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం, పెద్దగట్టు తండా గ్రామస్తులు తమ గ్రామ దేవాలయ ప్రాంగణంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి గుడికి సంబంధించిన స్థలంలో పంచాయతీ భవనాన్ని నిర్మించాలని సర్పంచ్ నిర్ణయించడాన్ని వారు తప్పుబడుతున్నారు. ఈ స్థలాన్ని గతంలో గ్రామ ప్రజలందరూ కలిసి, ఇంటికి 500 రూపాయల చొప్పున చందాలు వేసుకొని కేవలం దేవాలయ అవసరాల కోసమే కొనుగోలు చేశామని వారు పేర్కొన్నారు. దాదాపు 50 ఏళ్ల క్రితమే ఈ స్థలాన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నామని, ఇప్పటికీ ఆ నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని వివరించారు. గ్రామంలో ఇతర ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నప్పటికీ, కావాలని ఆలయ ప్రాంగణాన్ని ఎంచుకోవడం గ్రామస్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, వెంటనే ఈ నిర్మాణాన్ని నిలిపివేసి, గ్రామ ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉండే ఇతర ప్రభుత్వ స్థలంలో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రముఖులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## పెద్దాపురం గ్రామంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- తహసిల్దార్ దేవా సింగ్**



సామాజిక తెలంగాణ/ నాంపల్లి:-
నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో హాక వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాసిల్దార్ దేవా సింగ్. పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్. సెంటర్ ఇన్చార్జ్ జి విజయ్ కుమార్. రిబ్బన్ కట్ చేసి వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. నాంపల్లి తాసిల్దార్ దేవా సింగ్ మాట్లాడుతూ దొడ్డు,సన్నాలు రైతుల దగ్గర నుంచి కొనడానికి అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఓ జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలుపెల్ల లేకుండా ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ ఉపసర్పంచ్ బక్క రాంబాబు, వార్డు మెంబర్లు పోలేని ప్రశాంత్, నాంపల్లి పార్వతమ్మ శంకర్, కమిటీ మెంబర్లు భవాని, వెంకటమ్మ, బుచ్చమ్మ, రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో సోమవారం లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని, స్వామివారికీ మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావును గ్రామ పక్షాన ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిభావం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగేష్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు దేవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, రామరాజు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు అండగా

**-ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 13
విద్యలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు తన వంతు చేయూత అందిస్తానని ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ వరగంటి శ్రీను గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహ శ్రీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు లో 470 మార్కులకు 466 మార్కులు సాధించింది. . రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీ ని వరగంటి శ్రీనివాస్ గౌడ్ అభినందించి ఐదువేల రూపాయల నగదును అందజేశారు. అనంతరం వరగంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. నేహ శ్రీ మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,తొర్పునూరి రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి, తొర్పునూరి రాజు, ఉష్కగుల అరుణ్, తొరుపునురి మల్లేష్ గౌడ్, తొర్పునూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో టాపర్ గా అవుతాపురం విద్యార్థి

**-గద్దల సాయితేజ్**



పెద్దవంగర ఏప్రిల్ 13 సామాజిక తెలంగాణ
మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల సాయితేజ్ హైదరాబాద్ ఉప్పల్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచాడు. దీని పట్ల తల్లిదండ్రులు రామకృష్ణ - రాధ , అక్క సుష్మిత , కళాశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా సాయితేజ్ మాట్లాడుతూ... భవిష్యత్ లో ఇంకా సాధించేది చాలా ఉందని, జీవితంలో అంచెలంచెలుగా ఎదగాలంటే చదువొక్కటే మార్గమని అన్నాడు. ఇంతటి ప్రతిభ కనబరిచేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు,కళాశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు .

## ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ పలనగారి నాగేశ్వరి అశ్విని కుమార్ గౌడ్





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 13. . .
చౌటుప్పల మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో లబ్ది దారులు చిదుగుల్ల ఇందిర వెంకటేష్ గౌడ్ గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పలనగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇప్పించటమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బకనగారి శ్రవణ్ కుమార్ గౌడ్, పంచాయితీ కార్యదర్శి గీత, వార్డు సభ్యులు, ఎర్ర పూజ పరమేష్, బోయపల్లి విజయ అరుణ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర నాగరాజు, చిదుగుల్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసుల అవగాహన

**- శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి**



శివంపేట/సామాజిక తెలంగాణ
శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అధ్యక్షతన పోలీస్ శాఖ ఎస్సై మధుకర్ రెడ్డి,వారి భాగస్వామ్యంతో గ్రామసభ నిర్వహించి ూతీతీఱజవ ూశ్రీఱజవ తీమ్ మీద ప్రజలకు అవగహన కలిపించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లైసెన్స్ లేనిది ఎవరు వెహికల్స్ నడపవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి కూడా ఎవరు వెహికల్స్ నడపవద్దని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ,మండల స్పెషల్ ఆఫీసర్,ప్రతాప్ సింగ్,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,జిల్లా స్పోర్ట్స్ యువజన అధికారి,గంగళ రమేష్,మండల వైద్య అధికారి సాయిసౌమ్య,వార్డు సభ్యులు కామ్లయ్యగారి మల్లేశ్వరి నర్సింలు,కొవ్వురి యాదగిరి, కొడకంచి గణేష్ గౌడ్,షేర్పల్లి నరేష్,రెడ్డిపల్లి స్వరూప అశోక్,పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,పెద్దకోళ్ల విక్రం,తాజా మాజీ వార్డు సభ్యులు,కొవ్వూరి వెంకటేష్,బానపురం చిలకమ్మ శంకర్,ముయ్యడ్డి సింహం, అంగన్వాడీ సిబ్బంది ముద్దగాళ్ల నవీన,వైద్యాధికారి సిబ్బంది రేణుక, వెలుగు ఆఫీస్ సీఈవో కుంట సుజాత,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,బాసంపల్లి రామా గౌడ్, అరిగే ముత్యాలు,పత్రాల త్రినేష్ గౌడ్ కాముని నగేష్,మదుం అలీ,జోగిని నవీన్,మ్యాస మహేష్,చింతకింది పోచయ్య,గ్రామ పెద్ద యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.**



శివ్వంపేట/సామాజిక తెలంగాణ
శివ్వంపేట మండల కేంద్రం లో మిషన్ భగీరథ కార్మికుల మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ భూరత్నమ్మ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ సంస్థలో మిషన్ భగీరథ కార్మికులు దాదాపుగా వందమంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి 5 నుంచి 6 నెలలుగా వేతనాలు పెండింగులో ఉన్నాయని,ఉన్న వేతనలు కూడా జీవో నెంబర్ 11 ప్రకారం ఇవ్వడం లేదు అన్ని,వేతనలు జీవో ప్రకారం కార్మికుల అడిగితే బెదిరింపులకు గురి చేస్తూ విధుల నుండి తొలగిస్తున్నారని, ఐద,ఆరు నెలల నుండి వేతనాలు లేకుండా కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆయన అన్నారు. ఇచ్చే వేతనలలో కూడ వ్యత్యాసాలు ఉన్నాయని, కార్మికుల అందరికీ పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని ,జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలను కార్మికులకు అందరికీ కల్పించాలని, అలాగే పెట్రోల్ అలవెన్స్ ను, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింలు, స్వామి, మల్లేష్,అశోక్,పోచయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# నెమలికంటి వారి నామకరణ మహోత్సవ కార్యక్రమంలో హాజరైన



నెమలికంటి ధర్మనాయుడు,కుటుంబ సభ్యులు
జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 13 : గద్వాల జిల్లా కేంద్రంలోని స్రవంతి హాస్పిటల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలికంటి సంగాల నరసింహులు (చిన్నాయన) గారి మనవడు నామకరణం మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు నెమలికంటి ధర్మనాయుడు మరియు వారి కుటుంబ సభ్యులులి హాజరై బాబుకి చిరు కానుకను అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# భీం జననం భారత వికాసం



ముక్కలైన పేదగుండె పలకల్లో అక్షరానివై పుడితివా ఓ భీంరావు
రెక్కల ముక్కల చెమటచుక్కల్లో గుండెధైర్యమై పుడితివా ఓ భీంరావు
కాలే కడుపులు గుడిసె మంటల్లో బతుకు హక్కువై పుడితివా ఓ భీంరావు
వెలివాడల్లో వెతలను తీర్చే వేగుచుక్కవై పుడితివా ఓ భీంరావు
మలిన మనుషులన్న జాతి నుండి మహాశక్తివై పుడితివా ఓ భీంరావు
మహిళ మాన అభిమాన రక్షకుడివై పుడితివా ఓ భీంరావు
శ్రమదోపిడి భారతాన శ్రామిక చైతన్యమై పుడితివా ఓ భీంరావు
తరతరాల బానిస చీకటి తెరలను చీల్చే ప్రశ్నవై ప్రశ్నించే గొంతుకవై
పుడితివా ఓ భీంరావు
మాలో నువ్వై మాతో నువ్వై మమ్ము నడిపించే రాజ్యాంగమా
ప్రజాస్వామ్యమా అంబేద్కరా ..మీ జననం భారతావనికి వికాసం
జై భీం జైభీం జైభీం
తిరుమల నాగేంద్ర కుమార్

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న.

**-టిపిసిసి జనరల్ సెక్రటరీ,జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్**

**-డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి.**





జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 13 :
కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలోని డిసిసి ప్రజాబంగ్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ,గద్వాల జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.. అంతకుముందు నూతనంగా ఎన్నికైన డిసిసి కార్యవర్గ వైస్ ప్రెసిడెంట్లను,జనరల్ సెక్రటరీ లను,సెక్రటరీ లను డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డితో కలిసి టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటి నుంచి కమిటీలోని సభ్యులు వారికి ఇచ్చిన బాధ్యతలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. సభ్యులు డివిజన్ అధ్యక్షులను, డివిజన్ కమిటీలను,బూత్ ఏజెంట్లను,బూత్ కమిటీలను, సోషల్ మీడియా కో--ఆర్డినేటర్లను నియమించాలని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి డివిజన్?లో జరిగే ఏ కార్యక్రమమైనా ఇన్?ఛార్జీల పర్యవేక్షణలో జరుగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు .

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న.

**-టిపిసిసి జనరల్ సెక్రటరీ,జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్.**

**-డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి.**



జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 13 :
కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలోని డిసిసి ప్రజాబంగ్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ,గద్వాల జిల్లా ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.. అంతకుముందు నూతనంగా ఎన్నికైన డిసిసి కార్యవర్గ వైస్ ప్రెసిడెంట్లను,జనరల్ సెక్రటరీ లను,సెక్రటరీ లను డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డితో కలిసి టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటి నుంచి కమిటీలోని సభ్యులు వారికి ఇచ్చిన బాధ్యతలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. సభ్యులు డివిజన్ అధ్యక్షులను, డివిజన్ కమిటీలను,బూత్ ఏజెంట్లను,బూత్ కమిటీలను, సోషల్ మీడియా కో--ఆర్డినేటర్లను నియమించాలని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి డివిజన్?లో జరిగే ఏ కార్యక్రమమైనా ఇన్?ఛార్జీల పర్యవేక్షణలో జరుగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం ఏర్పాటు



మాడ్గులపల్లి/నల్గొండ /ఏప్రిల్ 13:(సామాజిక తెలంగాణ):-
99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాలిక లో భాగంగా“అరైవ్ అలైవ్” కార్యక్రమంను మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రోడ్డు భద్రత గ్రామసభ ను ప్రతి గ్రామ పోలీసు అధికారి తమకు కేటాయించిన గ్రామాలలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించినారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు మరియు ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం జరిగినది. గ్రామ సభల సందర్భంగా రోడ్డుకు ఇరు పక్కన గల కంపచెట్ల తొలగింపు, గుంతల పూడ్చివేత, వీధి దీపాల ఏర్పాటు, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానాలను చేయడం జరిగినది. గ్రామ సభల సందర్భంగా విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ లను కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఆర్ఓ సరోజా పావని, సర్పంచ్, ఎస్ఐ కృష్ణయ్య, ప్రభుత్వాన్ని శాఖల సంబంధించిన అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు యువకులు పాల్గొన్నారు.

# మానవసేవ చారిటబుల్ ట్రస్ట్ కి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి - దండా బుచ్చిబాబు



ఏప్రిల్ 13 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
ఉగాది సంబరాలు వస్తున్నాయంటేనే వ ు ు ం ద ు గా బాటసారులకు గుర్తు వచ్చేది మోడల్ కాలనీ కమాన్ మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ దండ బుచ్చిబాబు అనే అనవచ్చు, కొత్త సంవత్సరం తొలి పండగ ఉగాది నాడు 2016లో మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ తరఫునుంచి మొదలైన చలివేంద్రం ఈరోజు ఒక మహా వృక్షం లాగా బాటసారులకు ఆపన్న హస్తంగా మారింది , ప్రతిరోజు సుమారు 300 మందికి పైగా పెరుగన్నం, టమాటా రైస్, స్వీట్, అరటిపండు, మజ్జిగ, 24 గంటలు చల్లని నీరు మండు వేసవిలో నిర్విరామంగా 90 రోజులు అందిస్తుండటం విశేషం ఇదంతా పూర్తిగా దాతల సహకారంతోనే అని దండ బుచ్చిబాబు సంతోషం వ్యక్తపరిచారు పలు రాష్ట్రాల నుంచి హైదరాబాద్ మహానగరంలో ఎంతోమంది అనేక కారణాలతో వస్తూ ఉంటారని వారికి సరైన వసతులు కూడా ఉండవని సమయానికి మంచినీరు కూడా దొరకని పరిస్థితులు ఏర్పడతాయని అటువంటి వారికి ఇంకా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు మానవత్వంతో బాటసారులకు వారి వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ కు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎన్నటికీ మరువలేమని అన్నారు

# అరైవ్ అలైవ్ తో ప్రతి ప్రాణన్ని కాపాడాలి.

**- సర్పంచ్ నిరుడి దాస్.**




సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం వేల్పుగొండ గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతపై గ్రామ సర్పంచ్ నిరుడి దాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక “గ్రామసభ” నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ మాట్లాడుతూ ప్రమాదాల జంక్షన్ లను సూచించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రధాన కూడా లీలా వద్ద స్పీడ్ బేకలరు ఏర్పాటు చేయాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని అలాగే మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరి ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, వార్డు సభ్యులు ,అంగన్వాడీ కార్యకర్తలు సంగమణి, కవిత, ఏఎన్ఎంఏఆశ వర్కర్ దివ్య, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు వీవీజ ఘట్కేసర్ సర్కిల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గౌరవ మాజీ

( సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 13 : మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గారిని ఘట్కేసర్ లోని రైల్వే వంతెన నిర్మాణ పనులు ఆగిపోవడంతో వారం రోజుల క్రితం గౌరవ ఎమ్మెల్యే గారు శాసనసభ లో ఈ విషయాన్ని లేవనెత్తిన ప్రభుత్వం దగ్గర నుండి స్పందన లేకపోవడంతో గౌరవ ఎమ్మెల్యే గారిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్ గారు. పలుగుల మాధవ రెడ్డి గారు. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి గారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయిన విషయాన్ని మల్లారెడ్డి గారికి వివరించి మీరు ఇంతకు ముందు ఇచ్చిన డబ్బులతో నె ఇంతవరకు వంతెన పనులు జరిగాయని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాకపోవడంతో కాంట్రాక్టు గారు పనులు ఆపి వేయడం జరిగిందని తమరు పెద్ద మనసుతో మిగిలిపోయిన పనులకు తమరు కాంట్రాక్ట్ గారికి సాయం చేసినట్లయితే పనులు పూర్తయితాయని ప్రజలు పడుతున్న బాధలను ఇబ్బందులను దూరం చేసిన వారు అవుతారని ఇక్కడి ప్రజలు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని మల్లారెడ్డి గారికి విన్నవించడంతో మల్లారెడ్డి గారు సానుకూలంగా సంబంధించి



వెంటనే కాంటాక్ట్ గారితో మాట్లాడి మిగిలిపోయిన పనులకు తాను డబ్బులు ఇస్తానని చెప్పడంతో కాంట్రాక్ట్ గారు వెను వెంటనే ఘట్కేసర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి రావడం జరిగింది. త్వరలో పనులు మొదలు పెడతానని కాంట్రాక్టర్ సత్తిరెడ్డి గారు ఎమ్మెల్యే గారికి మరియు నాయకులకు ముందు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేం పడుతున్న బాధలను ఇబ్బందులను కనికరించి మిగిలిపోయిన వంతెన పనులకు తన సొంత డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చిన గౌరవ మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి గారికి ఘట్కేసర్ ప్రజల తరఫున భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఘట్కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ. యువజన సంఘాలు. అన్ని కుల సంఘాల నాయకులు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. రైల్వే వంతెన పనులు త్వరలో ప్రారంభమవుతాయని నాయకులు సంతోష వ్యక్తపరిచారు.

# గ్రామాలలో మౌలిక సమస్యలు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 13, దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారము అధికారులతో మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామాలలో బాధ్యతలు చేపట్టిన సర్పంచులుక్షేత్రస్థాయిలో పర్యటించి మౌలిక వసతులు ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామ సర్పంచులు ప్రభుత్వ అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ ఆదాయం బడ్జెట్కు అనుగుణంగా గ్రామాలలో ఉన్న మౌలిక సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని తక్షణమే పరిష్కరించుకున్నందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమై నందన గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా ముందుస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో గ్రామాలను దర్శించి అక్కడ సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో పార్వతి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి డి ఈ నగేష్ దేవరకొండ సీఐ వెంకటరెడ్డి సర్పంచులు అన్ని విభాగాల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించకపోవడం అమానుషం

**-ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి రెడ్డి పై చర్యలు తీసుకోవాలి**

శాలిగౌరారం, ఏప్రిల్ 13,(సామాజిక తెలంగాణ):- శాలిగౌరారం మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించకుండా దళిత సంఘాలను ఆహ్వానించకుండా అవమానపరిచిన శాలిగౌరారం మండల ఎంపీడీవో జ్యోతిలక్ష్మిని సస్పెండ్ చేయాలని పలువురు దళిత నాయకులు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని సీఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన దళిత రాజకీయ పార్టీల అఖిలపక్షం సమావేశంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ సిపిఎం సీనియర్ నాయకుడు సిరుపంగి రాములు బీజేపీ జిల్లా కాన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ లు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగినటువంటి మహనీయులైన డా బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించకపోవడం అమానుషమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గొప్పగా దళిత



మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారంగా నిర్వహిస్తున్నామని గొప్పలు చెపుతున్నారని,తప్ప ఆచరణలో లేదన్నారు.గతంలో మహనీయుల జయంతుల ను మండలంలోని దళిత ప్రజా ప్రతినిధులను మరియు దళిత సంఘాల నాయకులను పిలిచే అనవాయితీ ఉండేదని,రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి మహనీయులను అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ అఖిలపక్షం సమావేశంలో బీ ఆర్ ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు మామిడి రమేష్,ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కుంభం నర్సింహ్మా గౌడ్,మాచర్ల ప్రతాప్ మాదిగ,బాకీ వెంకటయ్యమాదిగ , బట్ట శ్రీనివాస్ మాదిగ,మామిడి శివప్రసాద్,వేముల ఆంజనేయులు,దేవరకొండ శ్రీను,గడ్డం శ్రీను,తాటిపాముల నర్సింహ,బట్ట రఘు,బట్ట లింగప్రసాద్,బీజేపీ మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-ఇబ్రహీంపట్నం ఎస్సై జి. నవీన్ కుమార్**




జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏ. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ ఇన్ స్పెక్టర్ ( ఎస్సై) జి. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వాహనదారుల నిర్లక్ష్యం వల్లే అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మితిమీరిన వేగం, హెల్మెట్ లేకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం మరియు డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడటం వంటి చర్యలు ప్రాణాంతకంగా మారుతున్నాయని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను నిబంధనల కోసం కాకుండా తమ కుటుంబాల భద్రత కోసమే పాటించాలని ఆయన కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలతో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ప్రమాద రహిత మండల ఏర్పాటుకు కృషి చేస్తామని ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటి పర్మిషన్ తీసుకొని వ్యాపార సముదాయం నిర్మించిన వారి కట్టడాలను కూల్చడం ఖాయం

**-మాస్టర్ షేక్షావలి ఆచారి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి**



సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణాలకు అనుమతి తీసుకొని వ్యాపార సముదాయాలుగా పన్నులు కడుతున్న నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేసిన కౌన్సిలర్ షేక్షా వలి ఆచారి. మున్సిపాలిటీని మోసం చేసి వ్యాపార సముదాయ యజమానులకు నోటీసులపై మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించిన షేక్షావలి ఆచారి. పన్నులు చెల్లించని వారి పేర్లను మీడియా సమావేశంలో బయటపెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాస్టర్ షేక్షావలి ఆచారి.అయిజ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ ఒక్క రూపాయికి ఇంటి నిర్మాణం తీసుకొని మున్సిపాలిటీ ఖజానాకు గండి కొడుతున్నారని మీడియా సమావేశంలో విరుచుకుపడిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండలాధ్యక్షుడు జయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సుదీర్ఘకాలం తర్వాత ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక) ఏప్రిల్-13 కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సోమవారం హోటల్ శ్వేత నందు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి డీఎస్సీ 2002 (అన్ ట్రైన్డ్) ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా 2003 మార్చి నెలలో ఉపాధ్యాయ వృత్తులోకి ప్రవేశించిన నాటినుండి అనేక సమస్యలను ఎదుర్కొని హక్కులను సాధించుకొని ఉన్నాము. ప్రస్తుతం విధి నిర్వహణలో నేటి వరకు దాదాపు 23 సంవత్సరాలు తర్వాత ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులందరం ఆత్మీయ సమ్మేళనం చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ ఆనందంగా అప్పటి స్మృతులను గుర్తు చేసుకున్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, గురువులకు,ఉద్యోగ కల్పించిన మహనీయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటివరకు విద్యా ప్రాముఖ్యతను తెలియజేస్తూ భావి భారత పౌరులను తయారు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో ఐక్యతతో ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేవెల్లి తిరుపతి,జాడి శ్రీనివాస్ పిట్టల దేవరాజ్,శంకర్ నాయక్, మోరే కుమార్ స్వామి ,వి.రాజేందర్, సదానందం, సోరుపాక ఐలయ్య,జి.తిరుపతి,మోహన్ నాయక్,విజయ్ కుమార్, రమేష్ ,కౌశక్,మల్లయ్య,కోట లక్ష్మన్,శంకర్ బాబు ,కిషోర్, నరేందర్, శారద, సీమ, పద్మలత, అమరేశ్వరి ,సుజాత, సునీత, సుభాషిని, భాగ్యలక్ష్మి, బిజిలి తిరుపతి, రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఆన్లైన్ సర్వీస్ ను ప్రారంభించిన బాతరాజు సత్యం





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్ , ఏప్రిల్ 13

చౌటుప్పల మున్సిపాలిటీ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సోమవారము రోజు ఎస్వి ఆన్లైన్ సర్వీస్ వ్యాపార సముదాయమును పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు. సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాతరాజు సత్యం మాట్లాడుతూ... యువత చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వతహాగా ఉపాధి ఏర్పాటు చేసుకొని, తమతో పాటు, మరో 10 మంది యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. పంతంగి ఉప సర్పంచ్ బోయ సదానందం శ్వేత గారు ఎస్వి ఆన్లైన్ దుకాణమును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సర్వీస్ ను చౌటుప్పల పట్టణ మరియు మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్పిడి వెంకట్ రెడ్డి, పాలకుల జంగయ్య, వెంకటేశం, లింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, చినుకాని మల్లేశం, బోయ రామచంద్రం,బోయ మల్లేష్, శాంతి కుమారి, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## మానవత్వం చాటుకున్న శివ స్వాములు
## మల్లేష్(శివ స్వామి) కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం



**శాలిగౌరారం,ఏప్రిల్ 13,(సామాజిక తెలంగాణ):-**
శాలిగౌరారం మండల కేంద్రం లోని మార్కెట్ కాలని కి చెందిన కోలాటం మాస్టర్ అనుముల మల్లేష్ (గురుస్వామి)సతీమణి సునీత ఇటీవలె అకాల మరణం చెందారు.సోమవారం శాలిగౌరారం శివ స్వాములు మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 25000/- వేల ఆర్థిక సహాయం అందించి తోటి శివ స్వామి(గురుస్వామి)కి అండగా నిలబడ్డారు.ఈ కార్యక్రమం లో కంది పెద్ద సైదులు,బొడ్డు నగేష్, నిమ్మల సురేష్ గౌడ్,కంది లింగస్వామి,మధు నాగరాజు,సుంచు ముత్యాలు, కంది చిన సైదులు,నిమ్మల నాగరాజు,నిమ్మల శ్రీను,బొడ్డు సతీష్,వడ్లకొండ బిక్షం,పోతుగంటి సైదులు,తండు సురేష్,దండగిరి రమేష్,ఆకవరం చారి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడండి - ప్రాణాలు కాపాడుకోండి

**బాధ్యతగా నడుచుకోవడం మనందరి బాధ్యత**
**ఉప్పేడు వీరాపురంలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన సదస్సు**
**సీఐ , ఎస్సై లను సన్మానించిన సర్పంచ్ , ఉపసర్పంచ్**
**ఉప్పేడు వీరాపురం పంచాయతీ సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ**





**సామాజిక తెలంగాణ దినపత్రిక //నూగురు వెంకటాపురం ( ఏప్రిల్ 13 ) :-**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీలో ఈరోజు "అరైవ్ అండ్ అలైవ్" పేరుతో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు, సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ, ఉపసర్పంచ్ గుండెల ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రమాదకరమని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ పెట్టుకోవాలి మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అనంతరం సీఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణాన్ని పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, హెల్మెట్ లేకుండా లేదా మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం, ఇలాంటి మంచి అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులను సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ , ఉపసర్పంచ్ గుండెల ప్రశాంత్ సాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ ముత్యం రమేష్ , ఎస్సై కొప్పుల తిరుపతిరావు లు సర్పంచ్ , ఉప సర్పంచ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## హక్కుల కోసం పోరాటం చేసిన విద్యుత్ ఉద్యోగులు.



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 13.**
జహీరాబాద్ నియోజకవర్గం సబ్ స్టేషన్ ఎదుట ఉద్యోగులు తమ సమస్యను పరిష్కరించుకుంటూ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడం జరిగింది హక్కుల కోసం తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడం సంచలనం లేపింది. ఈ విషయంపై కార్మికులకు న్యాయం జరిగేంత వరకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కార్మికుల ఆజ్ఞాపన. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గాని సంబంధిత అధికారులు గానీ వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయగలరని వారి విజ్ఞప్తి.

# రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్**
**- స్థానికులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ**



**నాగార్జునసాగర్ ఏప్రిల్ 13 సామాజిక తెలంగాణ**
ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమావళిని పాటించాలని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు. సోమవారము పైలాన్ కాలనీలోని మత్స్యకార భవనంలోని,హిల్ కాలనీలోని ఒకటవ వార్డులోనూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్ స్థానిక ప్రజలతో రోడ్డు భద్రత నియమా వాళ్ళని పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు .
ఈ కార్యక్రమంలో సాగర్ శీను నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనిషి ప్రాణం చాలా విలువైనదని రోడ్డు భద్రత నియమావళిని పాటించకుండా ప్రమాదాలకు గురవుతున్నారని అలాకాకుండా భద్రత నియమాలని పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ధరించాలని సూచించారు,అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు,అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తాగి వాహనాలు నడిపిన కూడా చర్యలు తప్పవని అన్నారు, గంజాయి డచ్ వంటి మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దని హెచ్చరించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారుడు సుమన్, కౌన్సిలర్ సాగర్ బాబు,సలహాదారులు,మైలపల్లి వెంకటేష్,నకిరే కంటి సైదులు, రాజగోపాల్ రెడ్డి,పట్టణ ఓబిసి అధ్యక్షులుజంగన్న, నాగార్జునసాగర్ పట్టణ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ,కార్యదర్శి తాతారావు,మైనార్టీ నాయకులు ముజీబ్,ది కొండ వేణు,రఘు, జయరాం,సత్యనారాయణ రెడ్డి ,రాంబాబు, ఏఎస్ఐ గురునాథం ,నాగేశ్వరరావు ,జావీద్ రాజేష్,సతీష్,మున్సిపల్ సిబ్బంది బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## ఆలూర్, దేగాంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఆర్మూర్,ఏప్రిల్ 13 (సామాజిక తెలంగాణ):**
ఆలూర్ మండల కేంద్రంతో పాటు దేగాం గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ ముక్కెర విజయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు ముక్కెర విజయ్,లింగారెడ్డి, కట్ట నరసయ్య మాట్లాడుతూ రైతులు తమ పంటను తప్పనిసరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని చెప్పారు. దళారులకు తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం తూకం,రవాణా సౌకర్యాలు కల్పించాలని స్పెషల్ ఆఫీసర్ స్వప్న, సొసైటీ సెక్రటరీ మల్లేష్‌లకు సూచించారు.లారీలు సమయానికి అందుబాటులో ఉంచి ధాన్యం తరలింపులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు త్వరితగతిన జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు 2389 రూపాయలు,బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,తద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు.ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మచ్చర్ల వీడీసీ చైర్మన్ దేవేందర్,ఆలూరు వీడీసీ చైర్మన్ సూర్యారెడ్డి, ఎంపీడీఓ గంగాధర్,సెక్రటరీ మల్లేష్, రైతులు పాలుగోన్నారు.

## అరవిందో విద్యార్థుల అసాధారణ ఫలితాలు



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 13**
ప్రభుత్వం ఆదివారం రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అరవిందో విద్యార్థులు అసాదరణ ఫలితాలను సాధించారు. జక్కిడి తనుశ్రీ 432/440 మార్కులతో రాష్ట్ర స్థాయి 6వ ర్యాంకు సాధించడం జరిగింది. అదే విధంగా కుంట రణక్ రెడ్డి 430/470 ఇరుగదిండ్ల సౌమ్య 414/440 రచ్చ వినయ్ 430/470 ఎడ్ల శ్రీజ 901/1000 మార్కులను సాధించారు. మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకుల యొక్క కృషి వలన రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వల్లమల రాజశేఖర్, డైరెక్టర్స్ పాలు విష్ణుకుమార్, వాలుగొండ శ్రీనివాస్, చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడి గా పసుపులేటి నరేంద్ర కృష్ణ



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**
భారత్ వికాస్ పరిషత్ -- తెలంగాణ ప్రాంతం భారత్ వికాస్ పరిషత్ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం జాతీయ ఏకృత, సామాజిక సౌహార్దం మరియు నిస్వార్థ సేవ ద్వారా సాంస్కృతిక విలువలతో కూడిన బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం. ఈ సంస్థ జాతీయ ఏకృత, భారతీయ సంస్కృతి, స్వయం సమృద్ధి మరియు సేవా భావం కలిగిన సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోంది.భారత్ వికాస్ పరిషత్ తన కార్యకలాపాలను "సంపర్క్, సహయోగ్, సంస్కార్, సేవ, సమర్పణ" అనే పంచసూత్రాలపై కొనసాగిస్తోంది. ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన నూతన కార్యవర్గాన్ని నియమించారు: రాష్ట్ర అధ్యక్షుడిగా: పసుపులేటి నరేంద్ర కృష్ణ ప్రధాన కార్యదర్శిగా: శివరామ కృష్ణ కోశాధికారిగా: బి. శ్రీనివాస్ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధి, జాతీయ ఏకృత మరియు సంస్కృతి విలువల పరిరక్షణలో సంస్థ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా వివిధ సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు .

సామాజిక తెలంగాణ
మంగళవారం14-4-2026

# దళిత మహిళ రేణుక కేసు ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు న్యాయం చేస్తామన్న కమిషన్



హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 13

గత నెలలో ఒక దళిత మహిళపై డెంటల్ హాస్పిటల్ డాక్టర్ చికిత్స నెపంతో అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన గురించి వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ కేసును పోలీసులు రకరకాల మలుపులు తిప్పుతూ ఉండడంతో సదరు బాధిత మహిళ రేణుక సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కలిసి తన గోడను వెళ్ళబోసుకుంది. రేణుక విలేకరులతో మాట్లాడుతూ నాపై అఘాయిత్యానికి పాల్పడ్డ శివకుమార్ రెడ్డి ని శిక్షించి తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్లో ప్రాధేయపడగా డాక్టర్ తో కుమ్మక్కైన ఎస్సై నాగరాజు ఒక ఒప్పందం కుదుర్చుకొని డబ్బులు దండుకోమని నాకు ఉచిత సలహా ఇస్తూ నాపై నా కుటుంబం పై నా క్యారెక్టర్ పై ఎంక్వయిరీలు చేపిస్తూ నన్ను మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్న ఎస్సై నాగరాజు పై చర్య తీసుకోవాలని కమిషన్కు విజ్ఞప్తి చేసినట్టు రేణుక తెలిపారు. రెండు మాసాల నుండి ఒక దురుద్దేశంతో నన్ను పళ్ళు ట్రీట్మెంట్ పేరుతో రెండు మాసాల పాటు హాస్పిటల్ చుట్టూ తిప్పుతు నా పుట్టు పూర్వత్తరాలు తెలుసుకున్న సదరు డాక్టరు నాపై లైంగిక దాడి చేయటాన్ని ఎంతో ఆవేదనతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎస్సై నాగరాజు నా మీదనే ఎంక్వయిరీ చేస్తున్నట్టు నన్ను బజారుకీడుస్తుండడం నన్ను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే నాకు శరణ్యం అని కమిషన్కు విన్నవించినట్లు ఆమె తెలిపారు. దళిత మహిళ అయిన నాపై శివకుమార్ రెడ్డి లైంగిక దాడికి పాల్పడితే వనస్థలిపురం పోలీసు వారు కేవలం కంటి తూడుపు చర్యగా ఈ జ్ టీచింగ్ చేసినట్టుగా ఎఫ్ఐఆర్లో కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తనను ఎంతో ఆవేదనకు గురిచేసిందని రేణుక కమిషన్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపింది. ఈ విషయంపై కమిషన్ స్పందించి నీకు న్యాయం జరగడానికి తక్షణమే చర్య తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు రేణుక తెలిపారు. ఈ కార్యక్రమం లో కురుమేటి అంజయ్య మాలమహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి రాజు అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు దైవదీనం రత్లావత్ శేఖర్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

-చామకూర మల్లారెడ్డి
-మాజీ మంత్రివర్యులు




మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు సామాజిక తెలంగాణ దినపత్రిక

మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాప్ దగ్గర మల్లారెడ్డి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చామకూర భద్ర రెడ్డి గారు ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ గారు ఘట్కేసర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్ గారు ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# రైస్ మిల్లింగ్ పాలసీపై మిల్లర్ల గళం




ములుగు జిల్లా సామాజిక తెలంగాణ

ప్రభుత్వం ప్రవేశపెట్టిన2025 26 రబీ అగ్రిమెంట్ సరైంది కాదు సహజ నష్టాలకు మిలర్లను బాద్యులను చేయటం సరికాదు సి.యం.ఆర్ డెలివరీ నిబంధనను సవరించాలి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మిల్లర్లతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లో ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'రైస్ కస్టమ్ మిల్లింగ్ పాలసీ 2025-26'లోని పలు నిబంధనలు రైస్ మిల్లర్లకు భారంగా మారాయని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలిసి ఆర్డిఓ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రైస్ మిల్లర్స్ తో కలిసి బాదం ప్రవీణ్ మీడియాతో మాట్లాడారు. కొత్త పాలసీలోని నిబంధనల్లో పారదర్శకత లోపించిందని అన్నారు. అదేవిదంగా అధికారులకు విశేష అధికారాలు కట్టబెట్టేలా మిల్లర్ల హక్కులను కాలరాసే విధంగా సదురు పాలసీ లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభ దశలోనే భారీగా బ్యాంక్ గ్యారెంటీలు, సెక్యూరిటీ డిపాజిట్లు అడగడం వల్ల చిన్న, మధ్యతరహా మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతపై ప్రభుత్వానికి బాధ్యత లేకపోవడం, తేమ శాతం మరియు సహజ నష్టాలకు మిల్లర్లనే బాధ్యులను చేయడం అన్యాయమని అన్నారు. చిన్నపాటి పొరపాట్లకు కూడా ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ (1955) కింద క్రిమినల్ కేసులు నమోదు చేసే నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. 100% జవీ= డెలివరీ నిబంధనను సవరించాలని, రవాణా మరియు నిల్వలో కలిగే నష్టాలకు తగిన వెసులుబాటు కల్పించాలని కోరారు. ప్రస్తుత పాలసీ మిల్లింగ్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా ఉందని, ప్రభుత్వం స్పందించి మిల్లర్లకు న్యాయం చేయని పక్షంలో మనుగడ కష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గురిజాల సహోదర్ రెడ్డి, ట్రెజరర్ యెలగందుల మోహన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ పాల్గొన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చటమే మన ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





నకిరేకల్ ఏప్రిల్ 13 సామాజిక తెలంగాణ దినపత్రిక

నకరికల్లు నియోజకవర్గం రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామంలో ఈరోజు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల స్వప్నమైన సంతింటికలను నెరవేర్చడమే మన ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయటానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రహదారులు తాగునీరు విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పనకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు కొత్త ఇళ్లలో ప్రవేశపెట్టిన లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబాలకు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు మహిళా సంఘం గ్రామ ప్రజలు

# ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి మణుగూరులో పర్యటన



జిల్లా సామాజిక తెలంగాణ

. పినపాకనియోజకవర్గం మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు, ఫైర్ బ్రాండ్ నేత రేణుక చౌదరి పర్యటన ఘనంగా జరిగింది. గురజాల గోపి రేణుక చౌదరి కి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు మరియు స్థానిక మహిళా నేతలు పాల్గొన్నారు. కార్యకర్తలు కొమ్ము డ్యాన్స్, టపాసులు, డబ్బు చప్పులతో ఉత్సాహభరితంగా స్వాగతం చేశారు. తదుపరి కార్యక్రమంలో, రేణుక చౌదరి మణుగూరు అంబేద్కర్ సెంటర్ పరిధిలోని క్యాంప్ కార్యాలయంలో రిజిస్టర్‌లో సంతకం చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలకు అభివాదం తెలుపుతూ ఉత్సాహంగా సంబురం చేశారు. అనంతరం గురజాల గోపి నివాసం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని తర్వాత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురజాల గోపి ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు .

# జమ్మికుంట మండలం గండ్రపల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన గ్రామ సభ




సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 13 ఏప్రిల్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో ఎర్రివ్ అలీవ్ మండేటెడ్ షెడ్యూల్ కింద రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పట్టణ సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువత, ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, ఉప సర్పంచ్ బీరేందర్ మ్యాక్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు .

# కారింగుల శంకర్ గౌడ్ ఆర్థిక సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన.



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.

గ్రేటర్ హైదరాబాద్ కిసర సర్కిల్ జవహార్ నగర్ మున్సిపల్ 2 వ డివిజన్ చంద్రపురి కాలనీ ముత్తు స్వామి కాలనీ నివాసులు అందరూ కలిసి 250.మీటర్స్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ నిహారిక 75000.హార్దిక సహయం అందజేయగా రచన స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి హార్దిక సహాయం తో పాటు కాలనీ వాసులు సమిష్టి సహకారం తో శంకర్ గౌడ్ చేతుల మీదుగా జె సి బి సహాయం తో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బూడిద వెంకటేష్ మహేందర్ యాదవ్ భాస్కర్ గౌడ్ అనీల్ ముదిరాజ్ కిషోర్ కిరణ్ రవి కర్ణాకర్ వంశీ విజయ్ రాజు పఠాన్ రాము భరత్ రాములమ్మ యాదలక్ష్మి నాగమణి షేకుంతల కాలనీ వాసులు పాల్గొన్నారు .

## కొత్వాల్‌గూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిన్నగండు రాజేందర్ నియామకం



**శంషాబాద్ సామాజిక తెలంగాణ:** శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్‌గూడ డివిజన్‌కు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిద్ధాంతి బస్తీకి చెందిన ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు చిన్నగండు రాజేందర్‌ను నియమించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజాసేవలో అనుభవం ఉన్న చిన్నగండు రాజేందర్‌ను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయన నాయకత్వంలో కొత్వాల్‌గూడ డివిజన్‌లో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. ఇక చిన్నగండు రాజేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి మరియు ప్రజల సేవ కోసం నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోణమొల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, రాచమల్ల జయసింహ, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సభ



**దేవరకొండ తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
దేవరకొండ మండలం, మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్‌అధ్యక్షుతన రోడ్డుప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభను ఏర్పాటుచేసారు. ఈసమావేశానికి దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు,సిఐ వెంకట్ రెడ్డి,హాజరై ప్రజలకురోడ్డుప్రమాదలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అందరూ హెల్మెంట్ వాడాలని. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్,ఇన్సూరెన్స్, లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ లాలూ నాయక్, పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్, పులిజాల సంతోష వెంకట్, కొర్ర కిషన్ నాయక్,పులిజాల నాగరాజు,మూడవత్ సోల్డ్ నాయక్,అధికారులు భాగ్యలక్ష్మి,కమలమ్మ, బుజ్జి,లచ్చి, కలమ్మ,ధనమ్మ, గ్రామప్రజలు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన ప్రతిజ్ఞ




**దేవరకొండ తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
నల్లగొండ జిల్లా,డిండి మండలం, గోనబోయినపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా గ్రామ పోలీస్ అధికారి హుస్సేన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు ప్రమాదాల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించారు. సర్పంచ్ వర్కాల బాల నారాయణ ,ఉప సర్పంచ్ బద్దెల బాల లింగయ్య పాల్గొన్నారు. గ్రామ పోలీస్ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పైన వెళ్లేటప్పుడు శిరస్త్రధారణి(హెల్మెట్) తప్పని సరిగా ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పక ధరించాలని, వాహానాలకు సంబంధించిన పేపర్లు ఇన్సూరెన్స్, అన్ని కలిగి ఉండాలని అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణాలను రక్షించడమే ప్రధాన లక్ష్యం

**-ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలి.**

**-అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల మరణాల రేటును తగ్గించడం మరియు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించడం.**

**(కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీలో సోమవారం ప్రజా పాలన - ప్రగతి పథం 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అరైవ్ - అలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,సీపీ గౌస్ ఆలం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ నేతృత్వంలో జిల్లా అధికారులు,గ్రామ ప్రజలు ర్యాలీ నిర్వహించి అనంతరం అధికారులు,ఆటో డ్రైవర్లు,ప్రజల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. మైనర్ లకు వాహానాలను ఇవ్వద్దు. మంత్రి గారి కొడుకు ఔటర్ రింగ్ రోడ్డు పై చనిపోయారు. రోడ్డు ప్రమాదం లో క్రికెటర్ కొడుకు,పలువురి నటీనటుల కొడుకులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈ సమాజం గౌరవంగా ఉండాలన్నా పిల్లలపైన తల్లి బాధ్యత




వహించాలని తెలిపారు. పిల్లలపై తల్లి ఎంతో శ్రద్ధ చూపుతుందని, పిల్లలు భవిష్యత్తు బాగు పడాలంటే డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహానాలను ఇవ్వద్దు. పిల్లల భవిష్యత్తు తల్లి దండ్రులకు ముఖ్యం. అలాగే మద్యం తాగి వాహానాలను నడపవద్దు. మీ పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,అతివేగం, మద్యం తాగి వాహానాలు నడప వద్దన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి,అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్,రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించాలని తెలిపారు. పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం,ఆటో,బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్,సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. రహదారి భద్రత లో భాగంగా ఎవరికైతే రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని 'గోల్డెన్ అవర్' తొలి గంట ప్రమాదం జరిగిన సమయం నుండి ఒక గంట కాలంలో ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25,000 రూపాయల నగదు బహుమతిని, మరియు ప్రశంసా పత్రాన్ని ప్రభుత్వం తరుపున అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,సీపీ,ఎమ్మెల్యే చేతుల మీదుగా పోలీస్ సిబ్బంది గోడ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం వాహన దారులకు హెల్మెట్స్ పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మరియు జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ మరియు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా,సీఐ సదన్ కుమార్,రామకృష్ణా కాలనీ గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత,ఉప సర్పంచ్ పోలం మల్లేష్,వార్డు సభ్యులు మరియు తిమ్మాపూర్ మండలం వివిధ గ్రామాల సర్పంచులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోఆప్షన్ ఎన్నికల సందడి

**- ఆమనగల్లు మున్సిపాలిటీలో నాలుగు స్థానాలకు పోటీ**

**- దరఖాస్తుకు ఈనెల 15న ఆఖరిరోజు**

**ఆమనగల్లు, తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
ఆమనగల్లు మున్సిపాలిటీలో కో ఆప్షన్ ఎన్నికల సందడి మొదలైంది. మున్సిపాలిటీలో ఉన్న నాలుగు కో ఆప్షన్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఈ నెల 9న మున్సిపల్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విధితమే. సోమవారం సాయంత్రం వరకు నాలుగు స్థానాలకు గాను 10 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుకు బుధవారం చివరిరోజు కావడంతో ఎక్కువ మంది ఆశావహులు తమ దరఖాస్తులు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. పదవులను ఆశిస్తున్న వారు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు.




అర్హులు వీరే. కోఆప్షన్ స్థానాలకు పోటీ చేయదలచుకున్న వారు ఆమనగల్లు మున్సిపాలిటీలో ఓటరుగా నమోదై ఉండడంతో పాటు 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. నాలుగు స్థానాలలో రెండు స్థానాలను మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న మాజీ ప్రజాప్రతినిధులకు కేటాయించారు. వీరిలో ఒకరు మహిళ అభ్యర్థి ఉండాలి. మరో రెండు స్థానాలను మైనార్టీ వర్గాలకు కేటాయించారు. వీరిలో కూడా ఒకరు మహిళ అభ్యర్థి ఉండాలి. మాజీ ప్రజాప్రతినిధుల కోటాలో పోటీ చేసేవారు ఐదు సంవత్సరాలు వార్డు కౌన్సిలర్, చైర్మన్, వైస్ చైర్మన్ వార్డు మెంబర్ అన్ని పదవులు కలిపి ఐదు సంవత్సరాలకు తక్కువ కాకుండా పని చేసి ఉండాలి.. లేదా రెవెన్యూ మండల పరిధిలో సర్పంచ్, లేదా వార్డు మెంబర్ లేదా రెండు కలిపి ఐదు సంవత్సరాలు పనిచేసిన వారు అర్హులు. మైనార్టీలలో ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిస్టులు, పార్శీలు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరంత తమ అర్హతలను నిర్ధారించే పత్రాలతో బుధవారం సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## వెల్దండలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు



**వెల్దండ, తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో సోమవారం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. “వాహనాలు నడిపి క్షేమంగా తిరిగి రావాలి. ప్రమాదం జరిగితే కుటుంబం పడే బాధ వర్ణనాతీతం” అని అన్నారు. గ్రామస్థులతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి, రంగనాథం, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, నాయకులు రషీద్, మట్ట భరత్, తిరుపతి రెడ్డి, ముదిగొండ రమేష్, మరేపల్లి శ్రీను, సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబాపూర్‌లో అంగరంగ వైభవంగా రక్త మైసమ్మ జాతర




**వికారాబాద్, తెలంగాణ పత్రిక)ఏప్రిల్-13**
పెద్దముల్ మండలంలోని ముంబాపూర్ గ్రామంలో సోమవారం రక్త మైసమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర పురస్కరించుకొని ఊరంతా బోనాలు ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. మంగళవారం జాతర ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం, పోతురాజుల విన్యాసం, ఒగ్గు కళాకారుల నృత్యాలు గ్రామంలో పండగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గురువ ధనరాజ్, కురువరాజు, కురువ వెంకటయ్య, బల్ల పెంటప్ప, సర్పంచ్ భార్గవి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మోహిత్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com